# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

ఆదివారం 30, ఆగస్టు 2026 | 16 పేజీలు





16లో

## విద్యతోపాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించుకోవాలి



## పుష్కరాలకు

# భద్రాద్రి సన్నద్ధం..

గోదావరి తీరాన పుష్కర పర్వానికి శ్రీకారం..!

- రూ.49 కోట్లతో పుష్కర ఘాట్ల నిర్మాణానికి శంకుస్థాపన.
- రామయ్య సన్నిధిలో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు
- భక్తుల సౌకర్యాలే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం
- ఘాట్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

2లో



భద్రాచలం, ఆగస్టు 29 (ప్రభాతవార్త): గోదావరి ఒడ్డున ఆధ్యాత్మిక సందడి మళ్లీ మొదలు కానుంది. భద్రాద్రి రామయ్య సన్నిధి.. గోదావరి పుణ్యజలాలు.. పుష్కర పర్వదినాలు.. ఈ మూడింటి కలయికతో 2027లో భద్రాచలం ఆధ్యాత్మిక క్షేత్రంగా కొత్త శోభను సంతరించుకోనుంది. గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటి నుంచే మౌలిక వసతులపై దృష్టి సారించింది. పుష్కర ఘాట్ల నిర్మాణాలకు శనివారం భూమిపూజ నిర్వహించడంతో పుష్కర ఏర్పాట్లకు అధికారికంగా శ్రీకారం చుట్టినట్లయింది. గోదావరి పరివాహక ప్రాంతంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పూజలు నిర్వహించి అనంతరం జేసీబీతో మట్టి తీసి ఘాట్ నిర్మాణ పనులను ప్రారంభించారు.

- మూడు విడతల్లో పుష్కర పనులకు కార్యాచరణ
- మార్చి నాటికి ప్రధాన పనులు పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం
- గోదావరి పరివాహక ప్రాంతమంతా పుష్కర శోభ
- పర్ణశాల నుంచి మోతేపట్టినగర్ వరకు అభివృద్ధి పనులు
- కరకట్ట సర్వీస్ రోడ్డుకు కొత్త రూపం
- భక్తుల రద్దీకి తగ్గట్టుగా రవాణా, పార్కింగ్ ఏర్పాట్లు
- రూ.351 కోట్లతో రామయ్య ఆలయ అభివృద్ధి పనులు
- పుష్కరాలకు ముందే సకల వసతులు సిద్ధం చేయాలి
- ఆధ్యాత్మికం.. పర్యాటకం.. అభివృద్ధికి పుష్కరాలు వేదిక
- సీతారాముని సన్నిధిలో పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఘన స్వాగతానికి సన్నాహాలు



16లో

## పనుల్లో నాణ్యతే ప్రథమం..!

పర్యవేక్షణ లోపిస్తే అభివృద్ధి లక్ష్యం దెబ్బతింటుంది ...

ప్రజాప్రతినిధులు.. స్థానికులు పనులపై నిఘా పెట్టాలి.. రూ.95.50 లక్షలతో రోడ్లు, సీసీ డ్రైన్లకు శంకుస్థాపన : మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం కలెక్టరేట్ ఆగస్టు29: (ప్రభాతవార్త) : అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని.. ప్రజాధనంతో చేపడుతున్న పనులు పదికాలాల పాటు మన్నికగా ఉండేలా చూడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పనులపై అధికారులు మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్‌లో రూ.95.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శనివారం మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు.



## అసభ్య ప్రవర్తనే అంతానికి దారి తీసింది

- ఆత్కూరు సమీపంలో జరిగిన హత్య కేసు ఛేదించిన పోలీసులు
- ఇద్దరు నిందితుల అరెస్ట్
- సాక్ష్యాల తారుమారు ఆరోపణలపై మరో ఇద్దరిపై కేసు
- వివరాలు వెల్లడించిన వైరా ఏసిపి

14లో



4లో

మౌలానా మృతితో ఉద్రిక్తంగా మారిన జింకలగూడెం

కారుతో ఢీకొట్టి హత్యాయత్నం..

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

- నిందితుడి ఇళ్లపై ఆగ్రహంతో దాడి.. ఓ ఇంటికి నిప్పు
- పోలీసుల సకాల స్పందనతో తప్పిన ప్రాణనష్టం..
- గ్రామాన్ని చుట్టుముట్టిన భారీ బలగాలు
- మృతదేహంతో నిందితుడి ఇంటి వద్ద బాధిత కుటుంబం ఆందోళన
- కఠిన చర్యలు, న్యాయం కోసం డిమాండ్

# పుష్కరాలకు భద్రాద్రి సన్నద్ధం..

మొదటిపేజీ తరువాయి

### రూ.49 కోట్లతో పుష్కర సన్నాహాలు

2027 గోదావరి పుష్కరాల కోసం పనులను మూడు విడతలుగా చేపడుతున్నట్లు కలెక్టర్ అంకిత్ తెలిపారు. తొలి విడతలో రూ.46.65 కోట్లు, రెండో విడతలో రూ.1.75 కోట్లు, మూడో విడతలో రూ.60 లక్షలు కలిపి మొత్తం దాదాపు రూ.49 కోట్లతో పుష్కర ఘాట్లు, అనుబంధ మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.వచ్చే ఏడాది మార్చి నాటికి ప్రధాన పనులన్నీ పూర్తి చేసేలా ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో పనులు కొనసాగనున్నాయి.

### గోదావరి తీరమంతా పుణ్యక్షేత్రంగా..

భద్రాచలంతో పాటు గోదావరి పరివాహక ప్రాంతంలోని పలు పుణ్యస్థలాలను పుష్కరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నారు. తొలుత భద్రాచలంలో ఘాట్ పనులు చేపట్టి, అనంతరం దుమ్ముగూడెం మండలం పర్ణశాల, బూర్గంపాడు మండలం మోతేపట్టినగర్ ప్రాంతాల్లో పనులు కొనసాగుతాయి. అటు తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లోని చిన్నరావిగూడెం, రామానుజవరం, రామచంద్రాపురం ప్రాంతాల్లోనూ పుష్కర ఘాట్లను అభివృద్ధి చేయనున్నారు. ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం ప్రాంతాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

### రామయ్య సన్నిధిలో పుష్కర స్నానం..

గోదావరి పుష్కరాలకు భద్రాచలానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతితో పాటు అన్ని రకాల సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యంగా కనిపిస్తోంది. రామయ్య దర్శనం.. గోదావరి పుణ్యస్నానం.. పుష్కర సంకల్పం భక్తులకు జీవితకాల ఆధ్యాత్మిక అనుభూతిగా మిగిలేలా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు పుష్కరాలకు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఇప్పటి నుంచే ప్రణాళికా బద్ధంగా పనులు చేపడుతున్నారు. పుణ్యస్నానాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నాన ఘాట్లు, మరుగుదొడ్లు, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, పార్కింగ్ తదితర సౌకర్యాలను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సి ఉంది.

### రాజమహేంద్రవరం పుష్కరాల తరహాలో..

గతంలో ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం వద్ద గోదావరి పుష్కరాలు నిర్వహించినప్పుడు దేశవ్యాప్తంగా ఏర్పడిన ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల రద్దీ, ఘాట్ల వద్ద ఏర్పాట్లు, రహదారులు, వసతులు, భద్రత వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని భద్రాచలంలో ముందస్తు ప్రణాళిక అవసరం. పుష్కర సమయంలో ఏర్పడే భారీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా, పార్కింగ్, వసతి, వైద్య సేవలు, అత్యవసర స్పందన, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాల్సి ఉంటుంది.

### కరకట్టకు కొత్త రూపం..

భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆర్‌అండ్‌బీ అధికారులకు సూచించారు. పుష్కరాల సమయంలో భక్తుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా



రహదారులను విస్తరించడం, పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేయడం, ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టడం కీలకం కానుంది.

### రూ.351 కోట్లతో రామయ్య ఆలయ అభివృద్ధి

పుష్కర ఏర్పాట్లతో పాటు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన అభివృద్ధి పనులు కూడా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.351 కోట్లతో ఆలయ అభివృద్ధి, మరమ్మతు పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ పనులను కలెక్టర్ అంకిత్, అధికారులు నిరంతరం సమీక్షిస్తూ వేగవంతం చేస్తున్నారని పేర్కొన్నారు. ఒకవైపు రామయ్య ఆలయ అభివృద్ధి.. మరోవైపు గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణం.. ఇంకోవైపు భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన.. ఇలా భద్రాచలం సమగ్ర ఆధ్యాత్మిక పర్యాటక క్షేత్రంగా రూపుదిద్దుకునే దిశగా అడుగులు పడుతున్నాయి.

### పుష్కరాలకు ముందే పూర్తిస్థాయి వసతులు

పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని స్నాన ఘాట్లు, తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య శిబిరాలు, రహదారులు, పార్కింగ్, భద్రత, సమాచార కేంద్రాలు వంటి సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది. పుష్కరాలు ప్రారంభమయ్యే సమయానికి పనులన్నీ పూర్తి చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### గోదావరి ఒడిలో.. రామయ్య చెంత.. పుష్కర పుణ్యస్నానం

భద్రాచలానికి పుష్కరాలు కొత్తేమీ కావు. గోదావరి తీరాన వెలసిన రామక్షేత్రం కావడంతో ఈ ప్రాంతానికి ఆధ్యాత్మిక ప్రాధాన్యత మరింత ప్రత్యేకం. గోదావరిలో పుణ్యస్నానం చేసి.. రామయ్యను దర్శించుకుని.. పుష్కర సంకల్పంతో స్వామివారి సన్నిధిలో ఆధ్యాత్మిక అనుభూతిని పొందేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలిరానున్నారు.2027 పుష్కరాలు భద్రాచలానికి కేవలం ఓ ఆధ్యాత్మిక ఉత్సవం మాత్రమే కాకుండా భక్తి, పర్యాటకం, మౌలిక వసతులు, స్థానిక ఆర్థికాభివృద్ధికి కొత్త అధ్యాయంగా మారే అవకాశం ఉంది. గోదావరి తల్లి ఒడిలో పుష్కర పుణ్యస్నానాలు.. రామయ్య సన్నిధిలో దర్శనం.. భక్తుల కోసం సకల సౌకర్యాలు.. ఈ సమ్మేళనంతో భద్రాద్రి పుష్కర వైభవానికి ఇప్పుడే తెరలేచింది. ఈ.వో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీ.ఈ శ్రీనివాస్ రెడ్డి, ఎస్.ఈ మహేశ్వర రావు, డీ.ఈ సబ్ డివిజన్ 1 భాగ్యరాజ్ రాథోడ్, ఈ.ఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ, పంచాయతీ ఈ.వో శ్రీనివాస్, తహసీల్దార్ రవి, వార్డు సభ్యులు సుబ్బా రావు, స్థానికులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్, ఏ.ఈ.ఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.



# పనుల్లో నాణ్యతే ప్రథమం..!

### పర్యవేక్షణ లోపిస్తే అభివృద్ధి లక్ష్యం దెబ్బతింటుంది

### ప్రజాప్రతినిధులు.. స్థానికులు పనులపై నిఘా పెట్టాలి

### రూ.95.50 లక్షలతో రోడ్లు, సీసీ డ్రైన్లకు శంకుస్థాపన

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం కలెక్టరేట్ ఆగస్టు29: (ప్రభాతవార్త) : అభివృద్ధి పనుల్లో నాణ్యతకు పెద్దపీట వేయాలని.. ప్రజాధనంతో చేపడుతున్న పనులు పదికాలాల పాటు మన్నికగా ఉండేలా చూడాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పనులపై అధికారులు మాత్రమే కాకుండా ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు కూడా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు.ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 42వ డివిజన్‌లో రూ.95.50 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శనివారం మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలన్నారు. పనుల అమలులో ఎలాంటి నిర్లక్ష్యానికి, నాణ్యతా లోపాలకు తావులేకుండా అధికారులు పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి.. ప్రతి రూపాయికి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చూడాలని సూచించారు.

### ప్రజలూ.. పర్యవేక్షించాలి!

అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో స్థానిక ప్రజలు కూడా నిరంతరం పరిశీలించాలని మంత్రి సూచించారు. పనుల్లో నాణ్యత లోపిస్తే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల భాగస్వామ్యంతో పనులు చేపట్టినప్పుడే వాటి నాణ్యత, మన్నిక మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

### నగర రూపురేఖలు మారాలి

ఖమ్మం నగరంలో మెరుగైన రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, ఇతర మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తుమ్మల తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. నగరాభివృద్ధి వేగవంతం కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

### పరిశుభ్రతే ఆరోగ్యానికి పునాది

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి అన్నారు. పారిశుద్ధ్యంపై ప్రజలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంతో ప్రజల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొదిల దేవేంద్రనాథ్ కు తుమ్మల నివాళులు



ఖమ్మం అర్బన్, ఆగస్టు 29(ప్రభాత వార్త ) సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్ తండ్రి పొదిల దేవేంద్రనాథ్ చిత్ర పటానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు నివాళులు అర్పించారు. ముదిగొండ మండలం ఖానాపురం గ్రామం వారి స్వగృహం లో నివాళులు తెలియచేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియ చేసారు. వారి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సాధు రమేష్ రెడ్డి, కమర్తపు మురళి, మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, తుపాకుల స్వామి,పసుపులేటి వెంకట్, బచ్చు మధు, సముద్రాల శ్రీనివాసరావు, మదారి పూర్ణ చందర్ రావు, జి శ్రీదేవి , చౌడం నరసింహారావు, పొదిల రవికుమార్ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజానీకం ఉన్నారు.

# సర్ వేగవంతం చేయాలి




**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాతవార్త**

**ఆగస్టు 29:** ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈఆర్‌ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్షించారు. ములుగు జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు, ఆర్డీఓ కృష్ణవేణి సమావేశంలో పాల్గొన్నారు.

### నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలి.

ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నోటీసుల పంపిణీని వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని సూచించారు. సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని తెలిపారు. నోటీసులు అందజేసిన రోజు నుంచి ఏడు రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్, నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సంబంధిత వ్యక్తులు సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీగా నోటీస్ బోర్డులపై నవీ కరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబు దారీతనం పాటించాలని తెలిపారు.ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ప్రక్రియ కోసం నియమించిన ఏఈఆర్‌ఓలకు అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

### 41,900 నోటీసులు జనరేట్.

జిల్లాలో అనామలీస్, మ్యాపింగ్ కాని ఓటర్లకు సంబంధించి 41,900 నోటీసులు జనరేట్ కాగా, ఇప్పటివరకు 10,909 నోటీసులు జారీ చేసి యాప్‌లో వివరాలను నవీకరించినట్లు జిల్లా కలెక్టర్ భోర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. 448 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తిచేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియను నిర్వహించి, నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగం నాయబ్ తహసీల్దార్ ఎం. నితీష్ పాల్గొన్నారు.

# గంజాయి మత్తుపై ఇల్లందు పోలీసుల ఉక్కుపాదం

**గంజాయి సేవిస్తున్న ఐదుగురి పట్టివేత**

**వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్ అనంతరం డీ అడిక్షన్ సెంటర్‌కు తరలింపు**

**యువత మత్తుకు దూరంగా ఉండాలని పోలీసుల పిలుపు**

ఇల్లందు, ఆగస్టు 30 ప్రభాతవార్త:



క్షణిక మత్తు కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దు గంజాయికి దూరంగా ఉంటేనే భవిష్యత్తు సురక్షితంఅనే సందేశంతో ఇల్లందు పోలీసులు మరోసారి యువతకు గట్టి హెచ్చరిక చేశారు. రోజురోజుకూ యువతలో మాదకద్రవ్యాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది. ఈ క్రమంలో ఇల్లందు పట్టణం, పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో గంజాయి సేవిస్తున్న ఐదుగురిని పోలీసులు అదుపులోకి తీసుకుని, పునరావాస దిశగా చర్యలు ప్రారంభించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు, ఇల్లందు డీఎస్పీ యూ. వెంకన్న బాబు పర్యవేక్షణలో, ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ నేతృత్వంలో ప్రత్యేక బృందాలు విస్తృత తనిఖీలు నిర్వహించాయి. అనుమానాస్పద ప్రాంతాలు, యువత ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో నిఘా పెట్టిన పోలీసులు గంజాయి సేవిస్తున్న ఐదుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షలతో నిజం వెలుగులోకిఅదుపులోకి తీసుకున్న వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నిబంధనల ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో గంజాయి సేవించినట్లు నిర్ధారణ కావడంతో పోలీసులు వారికి ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంపై కలిగే దుష్ప్రభావాలు, కుటుంబ బంధాలు దెబ్బతినడం, ఆర్థిక ఇబ్బందులు, నేరాల వైపు మళ్లే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సీఐ సురేష్ గౌడ్ స్పష్టమైన హెచ్చరికఈ సందర్భంగా సీఐ తాటిపాముల సురేష్ గౌడ్ మాట్లాడుతూ యువత గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిస కాకుండా జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టాలని సూచించారు. మత్తు పదార్థాలు క్షణిక ఆనందాన్ని మాత్రమే ఇస్తాయని, కానీ విద్య, ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్యం వంటి జీవితంలోని విలువైన అవకాశాలను దూరం చేస్తాయని హెచ్చరించారు.తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల్లో మార్పులను గుర్తించి వెంటనే స్పందించాలని, సమాజం కూడా మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. నేరస్తులుగా కాదు మార్పు దిశగా అడుగులుగంజాయి సేవించే వారిని కేవలం నేరస్తులుగా చూడడం కాకుండా, వారిని తిరిగి సాధారణ జీవితంలోకి తీసుకురావడమే పోలీసుల ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. వైద్య పరీక్షలు, కౌన్సెలింగ్ అనంతరం సంబంధిత ఐదుగురిని డీఅడిక్షన్ సెంటర్‌కు తరలించి పునరావాస చికిత్స అందించే చర్యలు చేపట్టారు.ప్రజలకు పోలీసుల విజ్ఞప్తిగంజాయి విక్రయాలు, అక్రమ రవాణా లేదా సేవనానికి సంబంధించిన సమాచారం ఎక్కడైనా తెలిసినా వెంటనే ఇల్లందు పోలీసులకు తెలియజేయాలని సీఐ సురేష్ గౌడ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల రహిత ఇల్లందు నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## నేరాలు-దారుణాలు

### 31వ తేదీన కోట మైసమ్మ జాతర వేలం పాటలు

కారేపల్లి ఆగస్టు29 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి లో గల కోట మైసమ్మ తల్లి ఆలయంలో దసరా పండుగ సందర్భంగా నిర్వహించే దుకాణాల వేలం పాటలు సోమవారం జరగనున్నాయి దసరా పండుగ సందర్భంగా జాతరలో విక్రయించే దుకాణాల సముదాయాలకు అధికారులు వేలంపాటలకు ఆహ్వానించారు. కోట మైసమ్మ జాతరలో పుట్నాలు పేలాలు. మిఠాయి అమ్ముకునే హక్కులకు సంబంధించి వేలం పాటలు నిర్వహించనున్నారు. సకాలంలో వ్యాపారులు పాటలకు హాజరుకావాలని ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ డాక్టర్ పట్టాభి రామారావు, వెంకటయ్య తెలిపారు.

### కార్తీక్ మృత దేహానికి మాజీ ఎమ్మెల్యే చంద్రావతి నివాళులు.

ఏన్కూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త :



మండల కేంద్రమైన ఏన్కూరు గ్రామానికి చెందిన దారా కార్తీక్ మృతి చెందారు.కార్తీక్ మృతి విషయం తెలుసుకున్న వైరా నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ బానోతు చంద్రావతి..ఆయన మృత దేహాన్ని సందర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ బానోతు చంద్రావతి మాట్లాడుతూ.. కార్తీక్ మృతి తనను తీవ్రంగా కలిచి వేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.దారా కార్తీక్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని ఆమె తెలిపారు.కార్తీ క్ ఆత్మకు శాంతి చేకూరాలని..ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ఇవ్వాలని భగవం తుడిని ఆమె ప్రార్థించారు.అదే విధంగా గ్రామంలోని నాయకులు కూడా దారా కార్తీక్ మృతదేహాన్ని సందర్శించి.. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు..స్థానిక నాయకులు..గ్రామస్తు లు..తదితరులు పాల్గొని కార్తీక్‌కు నివాళులర్పించారు.

## అనామాలిస్ ఓటర్లపై మల్లారంలో సమీక్ష

తల్లాడ ఆగస్టు 29: ప్రభాతవార్త



అనా మా లిస్ట్ ఓట్లపై శనివారం మండలంలోని మల్లారం గ్రామంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ కటికి కిరణ్ కుమార్ అధ్యక్ష తన జరిగిన సమావేశంలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజు మాట్లాడుతూ సర్ ఎన్నికల కార్యక్రమంలో అనామాలిస్ ఓట్లపై దృష్టి సారించాలని కోరారు అభ్యంతరాలు కొత్త ఓట్లు నమోదు తప్పు ఒప్పులపై బిఎల్ఓ బిఎల్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్కె సిద్ధిక్ మియా జిపిఓ స్వప్న నాయకులు ఏరి నరసింహారావు యశోద బి ఎల్ ఓ బిఎల్ఎలు పాల్గొన్నారు

## గొల్లగూడెంలో కేశవరెడ్డి మృతితో విషాదం

తల్లాడ ఆగస్టు 29 : ప్రభాతవార్త

మండ ల పరిధిలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన దుండేటి కేశవరెడ్డి



65 గత కొంతకాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం తుది శ్వాస విడిచారు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అను చరుడిగా ఉన్న కేశ వరెడ్డి మరణంతో గ్రామంలో విషాదం నెలకొంది కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొండేటి వీరారెడ్డి సోదరుడు కేశవరెడ్డి అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు దేహాన్ని ప్రత్యేక వాహనాలు అలంకరించి ఊరేగింపు నిర్వహించి అంత్యక్రియలు చేశారు. కేశవరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు

### విద్యార్థులకు యూనిఫాం పంపిణీ

కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:

జింకల బంజర ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం యూనిఫాం ను పంపిణీ చేశారు.ప్రభుత్వం సరఫరా చేసిన యూనిఫాం ను కెప్టెన్ బంజర సర్పంచ్ ఆరెమ్ అచ్చమ్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఉచిత పాఠ్య పుస్తకాలు,యూనిఫాం లను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలని ఈ కార్యక్రమంలో హెచ్ఎం జక్కుల వెంకటే శ్వర్లు, ఉపాధ్యాయుడు డి.శ్రీను,కాంగ్రెస్ నాయకుడు షేక్ ఖాసీం పాల్గొన్నారు.

### నేటి బాలలే రేపటి పౌరులు చదువులో రాణించాలి

వైరా టౌన్ ఆగస్టు 29 (ప్రభాతవార్త)

వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ మురళీకృష్ణ హాస్పిటల్ నందు ఖమ్మంకుచెందిన నాలుగో తరగతి ఐదోతరగతి చదువుతున్న విద్యార్థినులు సముద్రాల తేజస్విని అక్షితకు కు స్టడీ మెటీరియల్ కు రూ 5000 లను మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్ కాపా చంద్రకళ చేతులు మీదుగా అందించారు. పిల్లలు చదువులు రాణించాలని నేటి బాలలే రేపటి పౌరులని పేర్కొన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి తల్లిదండ్రులు ఆకాంక్షల నెరవేర్చాలని ఆమె చిన్నారులకు సూచించారు. పట్టుదలతో చదివి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్సి ఐఎఫ్ జిల్లా కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జి ఎం టి జిల్లా కోఆర్డినేటర్ ఉండు శ్యాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు చింతోజు నాగేశ్వరరావు,లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా అధ్యక్షులు కొల్లా రాంబాబు, సెక్రటరీ కొదమూరు రవి, లయన్స్ సభ్యులు తిరుపతి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల మయంగా మారిన వైరా ఖమ్మం ప్రధాన రహదారి

**తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో**

**గుంతలు పూడ్చే కార్యక్రమం**

వైరా టౌన్ ఆగస్టు 29 (ప్రభాతవార్త)





ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్లు గుంతల మయంగా మారడంతో శనివారం వైరా నియోజకవర్గ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గుంటలు పూడ్చే కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యం వేలాది వాహనాలు తిరిగే రోడ్డు గుంతలు ఏర్పడి వాహనాలు ప్రమాదానికి కురికావడానికి గమనించి గుంతల పుడ్చే కార్యక్రమాన్ని చేపట్టారు. పాలకులు అధికారులు నిరంతరం చూసుకుంటూ వెళ్తున్నారు తప్ప ఈ గుంటల మీద స్పందించట్లేదు అని విమర్శించారు. నిత్యం వేలాది వాహనాలు ఈ రహదారిలో ఖమ్మం నుంచి వైజాగ్ వరకు వెళ్లే వేలాది వాహనాలు రద్దీగా తిరిగే రోడ్లు గుంతల మయంగా మారడంతో చాలా ఇబ్బంది పడుతున్న వాహనదారులు. గుంటలో పడి టూ విల్లర్ వాహనాలు చాలా డ్యామేజ్ అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు మార్గాన వెళ్లే వాహనదారులు అధికారులకు గాని ప్రభుత్వానికి నిమ్మకు నీరు ఎత్తినట్లు చూస్తున్నారు కూడా మనకెందుకులే అని సూచి చూడకుండా వ్యవహరిస్తున్న తీర్ను ప్రజలు అసహ్యించుకుంటున్నారు. మరి ఇలాంటి ప్రభుత్వానికి అధికారులకి తెలుగుదేశం పార్టీ ఇకనైనా ఈ గుంతలతో ఉన్న రోడ్లు పూడ్చాలని. భారీ వాహనాలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని ప్రభుత్వం దృష్టికి తెలియపరుస్తున్నాము. వైరా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పల్లిపాడు గ్రామం దగ్గర నాలుగు అడుగులు నుండి ఐదు అడుగులు లోతు గుంటలు పడినవి చాల ఇబ్బందికరమైన స్థితిలో ఉన్న ఈ రోడ్లు తక్షణమే మరమ్మత్తులు చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టౌన్ అధ్యక్షుడు బొల్లేపల్లి శ్రీనివాసరావు, మండల నాయకుడు కిలారు సురేంద్ర, నియోజకవర్గ మాజీఇన్చార్జి చెరుకూరు చలపతి, వైరా వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ మోత్కూరు వెంకటేశ్వర్, ౣ మాజీ సొసైటీ చైర్మన్ మందడపు మసూద్ రావు, ఉపాధ్యక్షుడు అర్జున్ రావు, కార్యదర్శి గుడ్ల నాగేశ్వరరావు, మద్దినేని రామారావు, పి శ్యామసుందర్, దామా శ్రీనివాసరావు, బోడిపూడి మురళి, ఎలమంచి భోగేశ్వరరావు, తోనాటి సత్యం,చింతల శ్రీనివాసరావు, మద్దినేని శ్రీనివాసరావు, మరియు వైరా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన రైతు కమిషన్ బృందం

కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:



సీఎం రేవంత్ రెడ్డిని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రామిరెడ్డి, కమిషన్ సభ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి, కెవిన్ రెడ్డి, భవాని శనివారం మ ర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువా కప్పి సత్కరించారు.అనంతరం రెండు గంటల పాటు రైతు కమిషన్ కార్యకలాపాలతో పాటు పలు రాజకీయ పరిణామాలపై చర్చించా రు.కమిషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్ర మాలను అడిగి తెలుసుకున్న సీఎం రైతు సం క్షేమం కోసం వారికి పలు సూచనలు చేశారు.




# కారుతో ఢీకొట్టి హత్యాయత్నం..

**చికిత్స పొందుతూ వ్యక్తి మృతి**
**మోలానా మృతితో ఉద్రిక్తంగా మారిన జింకలగూడెం**
**నిందితుడి ఇళ్లపై ఆగ్రహంతో దాడి..**
**ఓ ఇంటికి నిప్పు పోలీసుల సకాల స్పందనతో తప్పిన ప్రాణనష్టం..**
**గ్రామాన్ని చుట్టుముట్టిన భారీ బలగాలు**
**మృతదేహంతో నిందితుడి ఇంటి వద్ద బాధిత కుటుంబం ఆందోళన**
**కఠిన చర్యలు, న్యాయం కోసం డిమాండ్**

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:





మృతుడు ఫైల్ ఫోటో

వివాహేతర సంబంధం నేపథ్యంలో తలెత్తిన వివాదం ఓ వ్యక్తి ప్రాణాలను బలిగొనడంతో బూర్గంపహాడ్ మండలం జింకలగూడెం గ్రామం శనివారం ఉద్రిక్తంగా మారింది. ఈ నెల 23న స్కార్పియో వాహనంతో ఢీకొట్టిన ఘటనలో తీవ్రంగా గాయపడిన షేక్ మోలానా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందడంతో గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. మోలానా మృతి విషయం తెలియగానే కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహానికి గురై నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్న షేక్ ఇస్మాయిల్ ఇళ్లపై దాడికి దిగారు. ఓ ఇంటికి నిప్పు పెట్టడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

**స్కార్పియోతో ఢీకొట్టిన ఘటన**

పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 23వ తేదీ ఉదయం జింకలగూడెంలో షేక్ ఇస్మాయిల్ తన స్కార్పియో వాహనంతో షేక్ మోలానాను ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనపై అదే రోజు మృతిని సోదరుడు నాగుల్ మీరా ఫిర్యాదు చేయడంతో బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేసి ఇస్మాయిల్‌ను అదుపులోకి తీసుకుని న్యాయస్థాన రిమాండ్‌కు తరలించారు. వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడిన మోలానాను కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స కొనసాగుతుండగా శనివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

**మృతితో భగ్గుమన్న ఆగ్రహం**

మోలానా మృతి వార్త జింకలగూడెంలో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు ఆగ్రహంతో నిందితుడు ఇస్మాయిల్‌కు చెందిన ఇళ్లపై దాడికి యత్నించారు. ఈ క్రమంలో ఓ ఇంటికి నిప్పు అంటించడంతో పరిస్థితి అదుపు తప్పే పరిస్థితి ఏర్పడింది. మరో ఇంటిపై కూడా దాడి జరిగినట్లు సమాచారం. నిందితుడికి సహకరిస్తున్నారనే ఆరోపణలతో గ్రామానికి చెందిన ఓ వార్డు సభ్యులు ఇంటిపైనా ఆందోళనకారులు దాడికి ప్రయత్నించినట్లు తెలిసింది. అయితే ఆయా ఇళ్లలో ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రాణనష్టం తప్పింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఆందోళనకారులను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.



**గ్రామాన్ని చుట్టుముట్టిన పోలీసులు**

మోలానా మృతి నేపథ్యంలో గ్రామంలో మరింత ఉద్రిక్తత తలెత్తే అవకాశం ఉందని భావించిన పోలీసు అధికారులు భారీగా బలగాలను మోహరించారు. డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ సతీష్, ఎస్సైలు అదనపు పోలీసు సిబ్బందితో జింకలగూడెం చేరుకుని పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షి ంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా గ్రామంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇళ్లపై దాడుల సమయంలో పోలీసులు సకాలంలో స్పందించడంతో పెద్ద ఎత్తున విధ్వంసం, ప్రాణనష్టం జరగకుండా అడ్డుకోగలిగారు.

**మృతదేహంతో నిందితుడి ఇంటి వద్ద ఆందోళన**

శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో మోలానా మృతదేహాన్ని గ్రామానికి తీసుకురావడంతో పరిస్థితి మరోసారి ఉద్రిక్తంగా మారింది. మృతదేహాన్ని నిందితుడు ఇస్మాయిల్ ఇంటి వద్ద ఉంచి బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు ఆందోళన చేపట్టారు. తమ కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని, నిందితుడిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించిన అన్ని అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

**బాధితులతో డీఎస్పీ చర్చలు**

పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి డీఎస్పీ సతీష్ కుమార్ బాధిత కుటుంబ సభ్యులతో పలుమార్లు చర్చలు జరిపారు. నిందితుడిని ఇప్పటికే అరెస్టు చేసి న్యాయస్థాన రిమాండ్‌కు తరలించినట్లు వివరించారు. ఘటనపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆందోళనకారులు శాంతించి పోలీసులకు సహకరించాలని కోరారు.

**శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా**

మోలానా మృతి, అనంతరం చోటుచేసుకున్న దాడుల నేపథ్యంలో జింకలగూడెంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అదనపు బలగాలతో పహారా కొనసాగిస్తున్నారు. ఘటనకు దారితీసిన కారణాలు, దాడిలో పాల్గొన్న వ్యక్తులు, ఆస్తినష్టానికి బాధ్యులైన వారిపై కూడా పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఒకవైపు మోలానా మృతిపై కుటుంబ సభ్యుల ఆవేదన, మరోవైపు ఆగ్రహావేశాలతో జరిగిన దాడులతో జింకలగూడెంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు.

## ఓటర్ నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరు

దుమ్ముగూడెం:ప్రభాతవార్త (ఆగస్టు 29)



ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియలో మ్యాపింగ్ కానీ వారికి ఓటర్ లిస్ట్ లో తప్పుగా నమోదైన వారికి దుమ్ముగూడెం మండలంలో నోటీసులు జారీ చేశారు నోటీసులు అందుకున్న వారు మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు నిర్వహించే విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొన్నారు శనివారం పోలింగ్ స్టేషన్100, 120 సీతానగరం అచ్యుతాపురం గ్రామానికి చెందిన నోటీసులు అందుకున్న వారు విచారణకు హాజరయ్యారు ఏ ఈ ఆర్ ఓ లు తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ ఎంపీడీవో వివేక్ రామ్ లు విచారణ చేశారు మండలంలో నోటీసులు జారీచేసిన వారికి విచారణలు సెప్టెంబర్ 26 వరకు మండలం లోని అన్నీ పోలింగ్ స్టేషన్ లకు విచారణలు జరుగుతాయని అట్టి విచారణలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుంది నోటీసు తీసుకున్న ఓటర్లు అందరూ విచారణకు తప్పనిసరిగా హాజరై వారి యొక్క ఓటర్ ఆధారాలు సమర్పించిన యెడల ఓట్లు సవరించు బడతాయని అధికారులు తెలిపారు నోటీసులు అందుకున్న అందరు ఓటర్లు విచారణలకు హాజరై సహకరించగలరని అధికారులు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ భరణిబాబు గిర్ధవర్ కల్లూరి వెంకటేశ్వరావు నర్సింహారరావు జూనియర్ అసిస్టెంట్ పి. చంద్రశేకర్ జి పి ఓలు సెక్రెటరీ లు తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (ఆగస్టు 29)




దుమ్ముగూడెం మండలలో పరిషత్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీ ్మనగరం గ్రామంలో తెలుగు భాష కోసం కృషి చేసిన వాడుక భాష పితామహుడు శ్రీ గిడుగు రామమూర్తి గారి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొడ్డు నాగేశ్వరరావు తెలుగు భాష గొప్పతనాన్ని వివరించి మాతృభాష తోనే మేధో వికాసం జరుగుతుందని అన్నారు తెలుగు భాష కేవలం పాఠ్యపుస్తకాల నుండే కాకుండా తెలుగు వార్తాపత్రికల నుండి కూడా తెలుగు భాషా జ్ఞానాన్ని పొందవచ్చని తెలిపారు విద్యార్థులకు వార్తాపత్రికలను ఇచ్చి అందులో తెలుగుకు సంబంధించిన సరళ పదాలు గుణింత పదాలు ఒత్తు పదాలు ద్విత్వాక్షర పదాలు సంయుక్తాక్షర పదాలు తెలుగు వ్యాకరణ అంశాలను గుర్తించమని విద్యార్థులకు ఇచ్చారు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య

పెనుబల్లి, ఆగస్టు 29, ప్రభాతవార్త

మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య కు పాల్పడ్డ సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మండల పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన దుగ్గిరాల శ్రీనివాసరావు (25) శుక్రవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వియం. బంజర్ పోలీస్లకు మృతుడి తండ్రి దుగ్గిరాల రామకృష్ణ పేర్కొన్న ఫిర్యాదులో నా కుటుంబ సభ్యులం అందరం శుక్రవారం ఓ శుభ కార్యక్రమానికి ఖమ్మం వెళ్ళామని, రాత్రి గం. 8.00ల సమయంలో ఇంటికి చేరుకోగా తలుపులు వేసియున్నాయని, అనుమానంతో తలుపులు పగలగొట్టడంతో తన కుమారుడు ఉరివేసుకుని యున్నాడని పోలీస్లకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. వియం. బంజర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇల్లు కూల్చిన ఉదంతంపై తుమ్మల యుగంధర్ కు బాధితుల ఫిర్యాదు

**ఖమ్మం ఆగస్టు 29, ప్రభాత వార్త:**

ఇటీవల రఘునాథపాలెం మండలం పువ్వాడ ఉదయ్ నగర్ లో తాను లేని సమయంలో రాత్రిపూట తన ఇల్లును కూల్చివేసిన ఉదంతంపై బాధితురాలు బుక్యా నాగేంద్ర తన భర్త శ్రీనివాస్ తో కలిసి , వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ యువ నేత తుమ్మల యుగంధర్ కు శనివారం ఫిర్యాదు చేశారు. ఇటీవల ఖమ్మం నగరంలోని రామచంద్రయ్య ప్రాంతంలో జరిగిన ఘర్షణలో తాను పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆ కేసును విత్ డ్రా చేసుకోమని నిందితులు తనను బెదిరిస్తున్నారని మరో బాధితురాలు కళావతి కూడా ఇదే సమయంలో తుమ్మల యుగంధర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఉపేంద్ర బాయి కు ఏమాత్రం సంబంధం లేకున్నా ఆమెను వివిధ సామాజిక మాధ్యమాలలో టార్గెట్ చేస్తూ అసభ్య పదజాలంతో దూషించడమే కాకుండా ఆమె వ్యక్తిత్వాన్ని హననం చేస్తున్నారని నాగేంద్ర తన ఫిర్యాదులో పేర్కొంటూ తన ఇల్లు కూల్చిన సంఘటనలో పాల్గొన్న వారందరిపై చర్యలు తీసుకుని, వారి నుండి తనకు నష్టపరిహారాన్ని ఇప్పించాలని కోరారు. అంతేకాకుండా గతంలో కూడా ఇదే విధంగా సర్పంచ్ అనుచరులు తన ఇంటి పై దాడికి దిగిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఆనాడే పోలీసులు చర్యలు తీసుకుంటే ఈ ఇల్లు కూల్చబడేది కాదని తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వారందరిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తన ఈ విషయంలో ప్రశ్నించినందుకు ఒంటరి, లంబాడి గిరిజన మహిళ ఉపేంద్ర బాయి ను కుల వివక్షతో టార్గెట్ చేసిన ఈ నిందితులపై ఎస్సీ



ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని కోరారు. మరో బాధితురాలు కళావతి తన వినతి పత్రంలో.... ఇటీవల జరిగిన ఒక ఘర్షణలో తాను పోలీసులకు ఫిర్యాదు చేయగా నమోదైన కేసును విత్ డ్రా చేసుకోమని నిందితులు ఇంటికి వచ్చి మరీ బెదిరిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువ నేత దీనిపై దృష్టి సారించి తనకు న్యాయం చేయాలని , వారి నుండి తనకు ప్రాణహాని ఉన్న దృష్ట్యా తనకు రక్షణ కల్పించాలని వినతి పత్రంలో ఆమె విన్నవించారు. వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్రబాయి, నాయకులు నల్ల నాగమణి, ఏ.సరోజని, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీను, గిరిజన నాయకులు రాంబాబు నాయక్ నాయక్ , వీరన్న నాయక్, కాంగ్రెస్ నాయకుడు రాము తదితరులు పాల్గొన్నారు.




## క్రీడా స్ఫూర్తితో కదిలిన త్రివేణి

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 29, ప్రభాత వార్త:**




జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రివేణి టాలెంట్ స్కూల్స్, ఖమ్మం శాఖలో క్రీడా స్ఫూర్తితో వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందించేలా పలు కార్యక్రమాలు నిర్వహించారు. క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులు స్కూల్ సెల్యూట్‌తో గౌరవం చాటారు. అనంతరం భారత హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. శాంతికి ప్రతీకగా పావురాలు, బెలూన్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ తమ ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షి ంచారు. ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. "ఆడుదాం.. ఎదుగుదాం.. గెలుద్దాం" అనే స్ఫూర్తితో విద్యార్థులు క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు, ఉపాధ్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ సందీప్, పీఈటీలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్‌విఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో క్రీడా దినోత్సవ వేడుకలు

**ఘనంగా "హాకీ విజార్డ్ " మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు**

**వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ శ్రీధర్ రావు**

**ఖమ్మం విద్యా విభాగం ఆగస్టు 29, ప్రభాత వార్త:**




ఎస్ వి ఎం సెంట్రల్ పబ్లిక్ స్కూల్ లో క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. "హాకీ విజార్డ్ " మేజర్ ధ్యాన్ చంద్ జయంతినిపురస్కరించుకొని స్థానిక శ్రీనివాస్ నగర్ లోని ఈ వేడుకలను నిర్వహించారు. ముందుగా స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్, ఉపాధ్యాయులు విద్యార్థులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్కూల్ డైరెక్టర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల జీవితంలో అత్యంత కీలకమైన భాగం అని, ఆటలు శారీరక దారుఢ్యాన్ని, ఆరోగ్యన్నే కాకుండా క్రమశిక్షణని, నాయకత్వ లక్షణాలు, ఓటమిని కూడా సమయస్ఫూర్తిగా అంగీకరించే అనుభవాన్ని నేర్పుతాయని విద్యార్థులకు సూచించారు. స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా సేవలను, దేశానిక ఆయన అందించిన క్రీడా స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ సేవకు గౌరవ డాక్టరేట్‌తో గుర్తింపు

**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 29.**

నిస్వార్థంగా సేవలు అందించే వారికి ఎప్పుడైనా, ఎక్కడైనా గౌరవం లభిస్తుందని అమెరికాలోని న్యూజెర్సీలో ఉన్న యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ అండ్ ఎక్సలెన్స్ డైరెక్టర్, తమిళనాడు మాజీ న్యాయమూర్తి డా. కె. వెంకటేశన్ అన్నారు. పాండిచ్చేరిలో నిర్వహించిన గౌరవ డాక్టరేట్ పురస్కార ప్రదాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా తమిళనాడు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (రిటైర్డ్) శ్రీ పి.ఆర్. శంపత్ మాట్లాడుతూ, వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ సమాజానికి సేవ చేస్తున్న వారిని ప్రోత్సహించేందుకు గౌరవ డాక్టరేట్ వేదికను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ది రే ఆఫ్ హోప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గట్ల అనిల్ రెడ్డి మాట్లాడుతూ, తమ సేవా కార్యక్రమాలను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందించిన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీకి, రీజినల్ జాయింట్ డైరెక్టర్ గౌని నర్సింహా గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మానసిక వత్తిడిని తట్టుకోగలిగినప్పుడే లక్ష్యాలను అధిక మించగలం

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు.**

**మానసిక ఒత్తిడి ఆదిగమించడం పై అవగాహనా కార్యక్రమం**

**ఖమ్మం వైద్య విభాగం,ఆగస్టు29(ప్రభాత వార్త)**

విద్యార్థులు మానసిక వత్తిడిని తట్టుకొగలిగినప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలుగుతారని జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. శనివారం నాయబజార్ జూనియర్ కళాశాలలో మానసిక ఒత్తిడి ఆదిగమించడం ఏలా అనే అంశం పైనా అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే మానసిక వత్తిడికి గురవుతున్నారని దీనికి కుటుంబసమస్యలు, సమాజంలో ఎదురయ్యే సమస్యలు కారణమని, ఫలితంగా విద్యార్థులు ఎంతో విలువైన జీవితాన్ని కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా, ప్రశాంతమైన మనసుతో లక్ష్యాలను చేరుకోవాలని అందుకు విద్యార్థులకు నిరంతరంగా అవగాహనా శిబిరాలు నిర్వహించాలని పిలునిచ్చారు. సమావేశం ఏర్పాటుచేసిన కళాశాల సిబ్బందిని అభినందించారు. పలువురు వక్తలు మాట్లాడినారు,అలాగే ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని కోరారు, అలాగే పిల్లలు సైతం తల్లిదండ్రులతో ప్రేమ పూర్వకంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మారుతున్న జీవనశైలి, చదువుల ఒత్తిడి కారణంగా చాలామంది విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒత్తిడిని ఎలా జయించాలి, మానసిక ఉల్లాసానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు వివరించారు. నిరంతరం యోగా, ధ్యానం చేయడం మరియు సానుకూల దృక్పథంతో ఉండటం ద్వారా ఒత్తిడిని సులభంగా అధిగమించవచ్చని నిరంతర సాధన ద్వారానే దీన్ని సాధించావచ్చని అయన పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఇలాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అరుణ, డాక్టర్ ఐ దేవిశ్రీ, మానసిక వైద్యనిపుణులు డాక్టర్ సోహెల్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ధనమ్మ, హెచ్ ఈ ఓ లు సత్యనారాయణ, బి వీరన్న, జడ్ ఎస్ జయపాల్, స్టూడెంట్ కోఆర్డినేటర్లు వై అనిత, కె జాన్ పాటిల్, ఏ ఎన్ ఎం శారద, అధ్యాపక సిబ్బందితోపాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## 3న గైనకాలజీస్ట్ వాక్ఇన్ఇంటర్వ్యూ

**డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్**

**ఖమ్మం వైద్య విభాగం,ఆగస్టు29(ప్రభాత వార్త)**

తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ) పరిధిలోని మధిర ఏరియా ఆసుపత్రిలో ప్రజలకు గైనకాలజీ వైద్య సేవలు రెండు నెలల కాలానికి (జాయిన్ అయిన తేదీ నుండి) తాత్కాలిక ప్రాతిపదికన అందించేందుకు సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు వాక్ఇన్ ఇంటర్వ్యూ ద్వారా గైనకాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ ఒకరిని ఎంపిక చేయనున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసీహెచ్ఎస్) డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన వైద్యునికి నెలకు లక్ష రూపాయల గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఎంబీబీఎస్‌తో పాటు ఎంఎస్ (ఓబీ !! జి వై ) ఉత్తీర్ణులై ఉండాలని, సంబంధిత విభాగంలో అదనపు అర్హతలు, సాధారణ పని అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రులు లేదా ఇతర ప్రభుత్వ వైద్య సంస్థల్లో గైనకాలజీ విభాగంలో పనిచేసిన అనుభవం ఉన్న అభ్యర్థులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలు రెగ్యులర్, కాంట్రాక్ట్ లేదా ఔట్‌సోర్సింగ్ పోస్టుల భర్తీ కాదని, ప్రజల అత్యవసర వైద్య అవసరాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో కేవలం రెండు నెలల కాలానికి మాత్రమే తాత్కాలిక సేవల కోసం చేపడుతున్న చర్య అని స్పష్టం చేశారు. వాక్ఇన్ ఇంటర్వ్యూ సెప్టెంబర్ 3న ఉదయం 11 గంటలకు కలెక్టరేట్ ఖమ్మం లోని జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం, మొదటి అంతస్తు, రూమ్ నంబర్ ఎఫ్ 2లోని సూపరింటెండెంట్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ విద్యార్హతలకు సంబంధించిన అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు, గత ప్రభుత్వ సేవల అనుభవ ధృవపత్రాలు, రెండు సెట్ల అటెస్టెడ్ జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలతో నిర్ణీత తేదీ, సమయానికి నేరుగా వాక్ఇన్ ఇంటర్వ్యూ కు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు, దరఖాస్తు నమూనా కోసం ఖమ్మం జిల్లా అధికారిక వెబ్సైటు హెచ్ పి టి పి ఎస్ ://ఖమ్మం .తెలంగాణ .గవర్నమెంట్ .ఇన్ ను సందర్శించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ప్రకటనలో తెలిపారు.




# నైట్ మ్యాచ్‌లకూ రజాక్ పూర్తి సహకారం !

**జయశంకర్ గ్రౌండ్ అభివృద్ధి నుంచి క్రీడా కార్యక్రమాల నిర్వహణ వరకు అండగా ఉంటానన్న కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి రజాక్**

రుద్రంపూర్, ఆగస్టు 29 ప్రభాతవార్త:

క్రీడాకారులు నైట్ మ్యాచ్‌లు నిర్వహించుకోవాలన్నా అవసరమైన అనుమతుల కోసం జీఎంతో మాట్లాడి పూర్తి సహకారం అందిస్తా"..యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తూ, క్రీడాకారుల అభివృద్ధికి ఎప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షుడు ఎండి రజాక్ స్పష్టం చేశారు. రుద్రంపూర్‌లోని జయశంకర్ గ్రౌండ్‌లో శంభో-11, పవర్‌జెన్ (కేటీపీఎస్) జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, ఆరోగ్యకరమైన పోటీ తత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువ క్రీడాకారులు ప్రతిభను చాటుకుని ఉన్నత స్థాయికి ఎదగాలంటే



వారికి సరైన ప్రోత్సాహం, సౌకర్యాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రుద్రంపూర్ జయశంకర్ గ్రౌండ్ అభివృద్ధి, క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావడంలో తాను ప్రత్యేక చొరవ తీసుకున్నానని రజాక్ పేర్కొన్నారు. భవిష్యత్‌లో కూడా గ్రౌండ్ అభివృద్ధి, క్రీడా కార్యక్రమాల నిర్వహణకు తన సహకారం నిరంతరం కొనసాగుతుందని హామీ ఇచ్చారు. గ్రౌండ్‌లో మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌కు రజాక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రీడాకారులు భవిష్యత్‌లో నైట్ మ్యాచ్‌లు నిర్వహించుకోవాలని భావిస్తే, అవసరమైన అనుమతుల కోసం జీఎం గారితో మాట్లాడి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. జయశంకర్ గ్రౌండ్‌ను మరింతగా క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని, యువత క్రీడల్లో రాణించేలా అవసరమైన చోట తన సహకారం ఎప్పుడూ ఉంటుందని రజాక్ తెలిపారు. ఫ్రెండ్లీ మ్యాచ్‌లో శంభో-11 జట్టుపై పవర్‌జెన్ (కేటీపీఎస్) జట్టు విజయం సాధించింది. విజేత జట్టును రజాక్ ప్రత్యేకంగా అభినందించారు. ఇరు జట్ల క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో పోటీపడటం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరైన క్రీడాకారులు, నిర్వాహకులు, అధికారులు, విలేకరులకు రజాక్ కృతజ్ఞతలు తెలిపారు. విలేకరులు మాట్లాడుతూ... జయశంకర్ గ్రౌండ్‌లో క్రీడా కార్యక్రమాల నిర్వహణ, అనుమతులు, సౌకర్యాల విషయంలో రజాక్ చూపుతున్న ప్రత్యేక చొరవ అభినందనీయమన్నారు. క్రీడాకారులకు ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన సేవలను ప్రశంసించారు. గ్రౌండ్ లో ప్రత్యేక వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. గ్రౌండ్ వినియోగానికి అనుమతి కల్పించిన జీఎం కి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కార్పొరేట్ శక్తులతో రేవంత్ రెడ్డి కుమ్మక్కు

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, ఆగస్టు 29 ప్రభాతవార్త:



జీవో నెంబర్ 97 వెంటనే రద్దు చేయాలని జైభీమ్ రావు భారత్ పార్టీ (జేబీపీ)రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ నందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... పాలిటెక్నిక్ కళాశాలలను శక్తి శాఖలో విలీనం చేయడం వల్ల సాంకేతిక విద్య యొక్క ప్రత్యేకత దెబ్బతింటుందని గతంలో పాలిటెక్నిక్ డిప్లమా కోర్సు చేసిన వారు ఈసెట్ ద్వారా నేరుగా బీటెక్ ద్వితీయ సంవత్సరంలో ప్రవేశం పొందే అవకాశం ఉండేదని రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయం మూలంగా విద్యార్థులు ఉన్నత విద్యలో అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి కార్పొరేట్ శక్తులతో కుమ్మకై పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేస్తున్నాడని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది పాలిటెక్నిక్ విద్యార్థులు టీసీలు తీసుకుంటున్నారని,విద్యార్థుల జీవితాలతో ముడిపడిన అంశం మీద ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేయాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చలగాటమాడే ఏప్రభుత్వాలు అయినా, ఏపార్టీలైనా కనుమరుగు కాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 97 రద్దు చేయాలని లేని పక్షంలో కలిసి వచ్చే విద్యార్థి సంఘాలను,రాజకీయ పార్టీలను కలుపుకుని ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జున రావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్, వినయ్, బన్నీ, రాజవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ వెలుగులు

**ఉచిత విద్యుత్ కనెక్షన్లతో ఎన్పీడీసీఎల్ సేవలు**

**చిన్నారుల భవిష్యత్తుకు మెరుగైన వసతులు**

**కల్పించడమే లక్ష్యం: ఎస్ఈ వెల్లడి**

కొత్తగూడెం, ఆగష్టు 29 ప్రభాతవార్త:

చిన్నారుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు తెలంగాణ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ ప్రత్యేక చర్యలు చేపడుతోందని భద్రాద్రి కొత్తగూడెం సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ గొట్టిముక్కుల మహేందర్ తెలిపారు. సర్కిల్ పరిధిలోని మొత్తం 1089 అంగన్వాడి కేంద్రాలకు ఉచితంగా విద్యుత్ కనెక్షన్లు అందించినట్లు వెల్లడించారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు, ప్రీస్కూల్ కార్యకలాపాలు, ఆటలు, అభ్యసన కార్యక్రమాలు, పోషకాహార పంపిణీ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన కార్యక్రమాలు సజావుగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఎంతో దోహదపడుతుందని ఎస్ఈ తెలిపారు. విద్యుత్ కనెక్షన్లు అందుబాటులోకి రావడంతో అంగన్వాడి కేంద్రాల్లో ఫ్యాన్లు, లైట్లు, తాగునీటి మోటార్లు, ఇతర విద్యుత్ పరికరాలు సక్రమంగా వినియోగించుకునే అవకాశం ఏర్పడిందన్నారు. దీంతో చిన్నారులు వేడి, ఉక్కపోత వంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యా, అభ్యసన కార్యక్రమాల్లో పాల్గొనగలుగుతున్నారని తెలిపారు. అలాగే అంగన్వాడి కార్యకర్తలు తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు విద్యుత్ సౌకర్యం ఉపయోగపడుతుందని చెప్పారు. చిన్నారుల సంక్షేమం, విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత అనుగుణంగా సర్కిల్ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడాన్ని సామాజిక బాధ్యతగా భావిస్తోందని ఎస్ఈ తెలిపారు. ప్రతి అంగన్వాడి కేంద్రం విద్యుత్ వెలుగులతో కళకళలాడేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు.

## బాల్య వివాహాలు నిర్మూలన, మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహనా

**నల్సా ఆశ న్యాయ సహాయ యూనిట్ ప్యానల్ అడ్వకేట్లు**

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని కూలీ లైన్ జెడ్పీ హైస్కూల్ లో శనివారం విద్యార్థులకు బాల్య వివాహాలు మరియు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన నల్సా ఆశ న్యాయ సహాయ యూనిట్ ప్యానల్ అడ్వకేట్లు గాజుల రామ మూర్తి, షాజహాన్ పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గాజుల రామ మూర్తి మాట్లాడుతూ... బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, బాల్య వివాహాల వల్ల విద్యకు దూరమవడంతో పాటు శారీరక, మానసిక సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. షాజహాన్ పర్వీన్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం మరియు భవిష్యత్తుపై వాటి ప్రభావాన్ని వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థులు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలు మరియు న్యాయ సహాయ సేవల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని న్యాయవాదులు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, పెసరమిల్లి నాగేశ్వర రావు, పారా లీగల్ వాలంటరి,షానాజ్ బేగం, స్కూల్ హెడ్మాస్టర్ లాలు, టీచర్ దేవీలాల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.




## రాష్ట్రస్థాయి అండర్16 బాలికల ఫుట్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:



తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి అండర్16 జూనియర్ బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేశారు. ఈ నెల 26వ తేదీన నిర్వహించిన జిల్లా జట్టు ఎంపికల్లో పలువురు బాలికలు తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణులను ఎంపిక చేసి జిల్లా జట్టును రూపొందించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంసి పాస్నెట్, సీనియర్ క్రీడాకారులు నిరంజన్, ప్రేమ్‌కుమార్, ప్రవీణ్, కౌశిక్, జిల్లా కార్యదర్శి నరేందర్, రాజులు ఆధ్వర్యంలో జట్టు ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ఎంపికైన బాలికలు త్వరలో నిజామాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి అండర్ 16 జూనియర్ బాలికల ఇంటర్ డిస్ట్రిక్ట్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా తరఫున బరిలోకి దిగనున్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా ప్రతిష్టను మరింత పెంచాలని నిర్వాహకులు ఆకాంక్షి ంచారు.

## త్రివేణిలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

లక్ష్మీ మ్రదేవిపల్లి, ఆగష్టు 29 ప్రభాతవార్త:



స్థానిక లక్ష్మీ మ్రదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్చంద్ 121వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. భారతదేశానికి చెందిన గొప్ప హాకీ క్రీడాకారుడు. ఆయనను˝హాకీ మాంత్రికుడు“ (ది విజార్డ్ అఫ్ హాకీ) అని ప్రపంచవ్యాప్తంగా గౌరవిస్తారు. ఆయన అద్భుతమైన ఆటతీరు భారతదేశానికి హాకీలో ప్రపంచ ఖ్యాతిని తీసుకువచ్చింది. త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి జగదీశ్ మాట్లాడుతూ˝ప్రతిభ ఒక్కటే విజయాన్ని ఇవ్వదు. నిరంతర సాధన, క్రమశిక్షణ, పట్టుదల, దేశం పట్ల ప్రేమ ఉంటేనే గొప్ప విజయాన్ని సాధించగలం“ అని అందుకే మేజర్ ధ్యాన్ చంద్ భారత క్రీడా చరిత్రలో ఎప్పటికీ మరువలేని హాకీ మాంత్రికుడిగా నిలిచిపోయారు. ధ్యాన్ చంద్ భారత హాకీ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగారు. ఆయన 1928, 1932, 1936 ఒలంపిక్ క్రీడల్లో భారతదేశానికి బంగారు పతకాలు సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు అని తెలిపారు. త్రివేణి పాఠశాలల సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి. సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ మరియు వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయుని, ఉ పాధ్యాయులు పి.ఈ.టిలు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సాధనకు పాదయాత్ర




ఎర్రుపాలెం, ఆగస్ట్ 29: ప్రభాతవార్త.

రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఖమ్మం జిల్లా స్థాయి పాదయాత్ర శనివారం ఎర్రుపాలెం మండలంలో కొనసాగింది. మండల కేంద్రంలోని రింగ్ సెంటర్ నుంచి స్థానిక జర్నలిస్ట్ లతో కలిసి ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి, రైల్వే స్టేషన్ సెంటర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తహసీల్దార్ కె. సునీత ఎలిజిబెత్‌కు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేసేలా ప్రభుత్వానికి తమ వినతిని తెలియజేయాలని కోరారు. జర్నలిస్టుల న్యాయమైన కోర్కెను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కల్పించాలని అ ఖిలపక్ష నాయకులు కోరారు. అఖిలపక్షాల సంఘీభావం పాదయాత్రకు మండలంలోని వివిధ రాజకీయ పార్టీలు, ఉద్యోగ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, గ్రామపంచాయతీ సర్పంచ్ నండ్రు అశ్విని, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు శీలం కవిత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొగ్గుల శ్రీనివాసరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వరరెడ్డి, దోమందుల సామేలు, బీజేపీ మండల అధ్యక్షుడు అనుమోలు సురేష్, నూతక్కి నరసింహారావు, సీపీఎం నాయకులు గామాసు జోగయ్య, నాగులవంచ వెంకటరామయ్య, యూటీఎఫ్ నాయకులు అనుమోలు కోటేశ్వరరావు, కంచర్ల శ్రీనివాసరావు, నండ్రు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పాదయాత్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టుల సొంతింటి కలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణనలోకి తీసుకుని త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. తమ పాదయాత్రకు సంఘీభావం తెలిపిన మండల అ ఖిలపక్షం నాయకులకు జర్నలిస్ట్ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి తేనే వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి కొత్త యాకేష్, టీబీజేఏ జిల్లా కార్యదర్శి మానుకొండ రవికిరణ్, స్టేట్ కౌన్సిల్ సభ్యురాలు నలబోల మధుశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.ఎస్. చక్రవర్తి, రాష్ట్ర నాయకులు మారెడ్డి నాగేందర్‌రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, దగ్గుపాటి మాధవరావు, జానీ పాషా, కొరకొప్పుల రాంబాబు, గుడిమెట్ల మోహన్‌రావు, టీబీజేఏ కెమెరామెన్స్ జిల్లా కార్యదర్శి భూక్యా గణేష్, కోశాధికారి యూసఫ్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు అర్షద్, నాయకులు గంగుల గోపి, మందా శరత్, చిర్రా పవన్, తిరుపతిరావు, ఎండి షకీల్ మహ్మద్, స్మార్ట్ గుప్తా, కెదాసి కిరణ్‌కుమార్, మండల పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# అసభ్య ప్రవర్తనే అంతానికి దారి తీసింది

**ఆత్కూరు సమీపంలో జరిగిన హత్య కేసు చేదించిన పోలీసులు**

**ఇద్దరు నిందితుల అరెస్ట్**

**సాక్షాల తారుమారు ఆరోపణలపై మరో ఇరువురి పై కేసు**



మధిర ఆగస్టు 29 ప్రభాతవార్త

తాగిన మైకంలో వివాహిత మహిళ పట్ల చేసిన అసభ్య ప్రవర్తన ఒకని ప్రాణాలను తీసింది. ఈనెల 10న రాత్రి మధిర పట్టణ శివారు ఆత్కూరు రోడ్డులో పివిఆర్ ఫంక్షన్ హాల్ వద్ద జరిగిన హత్య కేసును పట్టణ పోలీసులు చేదించారు. వైరా ఏసిపి సాధుల సారంగపాణి మధిర పట్టణ సిఐ దోమల రమేష్ తో కలిసి శనివారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. బీహార్ రాష్ట్రానికి చెంది ప్రస్తుతం ఖమ్మం పట్టణంలోని గట్టయ్య సెంటర్ లో ట్రైలర్ గా జీవనం సాగిస్తున్న ఎండి తాలీం (45) ఈనెల 10న రాత్రి సుమారు 10:30 గంటల సమయంలో మద్యం సేవించిన మృతుడు నడుచుకుంటూ పివిఆర్ కళ్యాణమండపం సమీపంలోని కాసర్ల వెంకటేశ్వరరావు ట్రిక్స్ కంపెనీ వద్దకు వెళ్లాడు. ఆ సమయంలో అక్కడ బయట పనులు చేసుకుంటున్న ఎర్రుపాలెం మండలం గుంటుపల్లి గోపవరం గ్రామానికి చెందిన గుంజి రాములమ్మ (40) వద్దకు వెళ్లి అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తూ అదే రీతిన వ్యవహరించాడు. ఈ విషయాన్ని అక్కడే ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గంపలగూడెం మండలం పెద్ద కొమెరా గ్రామానికి చెందిన గద్దల జమలయ్య (33) గమనించి అడ్డుకోబోయాడు. మృతుడు ప్రవర్తించిన తీరుపై విసుగు చెందిన జమలయ్య మద్యం మత్తులో ఆవేశంతో సమీపంలో ఉన్న కర్రతో మృతుని తలపై శరీర భాగాలపై కొట్టడంతో మృతుడు తాలిం తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆందోళన కు గురైన జమలయ్య, రాములమ్మలు మృతుని కొట్టిన కర్ర ను అతని సెల్ ఫోను ను తీసుకొని జీలుగుమాడు గ్రామంలోని వారుంటున్న గదిలో దాచిపెట్టారు. ఈ విషయాన్ని ట్రిక్స్ కంపెనీ యజమాని కాసర్ల వెంకటేశ్వరరావు కు తెలియజేయడంతో ఈ విషయాన్ని ఎవరికీ చెప్పవద్దని మీరు ఇక్కడి నుండి పారిపోమని సదరు యజమానితో పాటు అతని అల్లుడు పేరయ్య పేర్కొనడంతో నిందితులు తప్పించుకుని పారిపోయినట్లు ఏసిపి వెల్లడించారు. ఈ కేసులో ప్రధాన నిందితులు జమలయ్య రాములమ్మ లతోపాటు సాక్షాలను తారుమారు చేయడం తో పాటు నిందితులను పారిపొమ్మని చెప్పడం, తనకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు వెల్లడించకుండా ఉండడం లను నేరంగా పరిగణిస్తూ ట్రిక్స్ కంపెనీ యజమాని కాసర్ల వెంకటేశ్వరరావు అతని అల్లుడు పేరయ్య లను దోషులుగా ఈ కేసులో చేర్చడం జరిగిందని ఏసిపి సారంగపాణి వెల్లడించారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నదని ప్రధాన నిందితులు ఇరువురిని అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఆయన తెలిపారు. కేసు చేదించడంలో సిఐ దోమల రమేష్ తో పాటు ఆయన సూచనలతో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్సై నవిత కానిస్టేబుల్ లు శివ సుధాకర్ జనార్దన్ సైదులు ఉమెన్ పీసీ మాధవి లను ఏసిపి అభినందించారు.

# శ్రీనిధి లో ఘనంగా జాతీయ క్రీడా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



మధిర ఆగస్టు 29 ప్రభాతవార్త

జాతీయ క్రీడా దినోత్సవం తెలుగు భాష దినోత్సవాలను పురస్కరించుకొని శ్రీనిధి టాలెంట్ స్కూల్ లో వేడుకలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సెక్రటరీ కరస్పాండెంట్ బి. అంజన్ బాబు తోపాటు డైరెక్టర్ సి.హెచ్. చందు, ప్రిన్సిపల్ డి. శ్రీనివాసరావు, పి.డి. ప్రవీణ్ కుమార్ తదితరులు మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. విద్యార్థులకు మేజర్ ధ్యాన్ చంద్ గారి జీవితం, క్రీడా ప్రస్థానం, హాకీ రంగానికి ఆయన చేసిన సేవలు, క్రీడల పట్ల ఆయనకున్న అంకితభావం గురించి వివరించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్‌ను పెంపొందిస్తాయని అన్నారు. అదేవిధంగా తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగు భాష గొప్ప తనాన్ని తెలిపారు




# దేవేంద్రనాథ్‌కు మంత్రి తుమ్మల ఘన నివాళి



ముదిగొండ, ప్రభాతవార్త ఆగస్టు 29:

ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పొదిల రవికుమార్ తండ్రి పొదిల దేవేంద్రనాథ్ మృతి పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. ఖానాపురం గ్రామానికి విచ్చేసిన మంత్రి తుమ్మల దేవేంద్రనాథ్ పార్థివదేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి తుమ్మల మాట్లాడుతూ దేవేంద్రనాథ్ మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, గ్రామ ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. మంత్రి వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సాధు రమేష్‌రెడ్డి, కమర్తపు మురళి, మార్కెట్ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, సీనియర్ నాయకులు శెట్టి రంగారావు, పసుపులేటి దేవేందర్, గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా, సొసైటీ చైర్మన్ చైర్మన్ తుపాకుల యాలగొండ స్వామి, పసుపులేటి వెంకట్, బచ్చు మధు, సముద్రాల శ్రీనివాసరావు, మదూరి పూర్ణచందర్‌రావు, రావిర్తి శరత్‌కుమార్, జి. శ్రీదేవి, కానిశెట్టి నరసయ్య, చౌడం నరసింహారావు, పసుపులేటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే జీ.వి.వి.ఎల్. పొదిల రవికుమార్ కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ ప్రజలు పాల్గొని దేవేంద్రనాథ్‌కు నివాళులర్పించారు.

# జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం పాదయాత్ర

ముదిగొండ ప్రభాతవార్త, ఆగస్టు 29:



జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ముదిగొండ మండల కేంద్రంలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. పాదయాత్రలో పాల్గొని జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతును ప్రకటించారు. ముదిగొండ మండల కేంద్రానికి చేరుకున్న టిడబ్ల్యూజేఎఫ్ పాదయాత్రకు సీపీఎం, బీఆర్ఎస్, ఎంఆర్‌పీఎస్ పార్టీల నాయకులతో పాటు పలు ప్రజా సంఘాల ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం వారితో కలిసి పాదయాత్రలో పాల్గొన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో, ప్రజలకు ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని చేరవేయడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని నాయకులు పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వారి సమస్యను సానుకూలంగా పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టిడబ్ల్యూజేఎఫ్ చేపట్టిన పాదయాత్రకు అన్ని వర్గాల నుంచి మద్దతు లభించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టులకు న్యాయం చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం, బీఆర్ఎస్, ఎంఆర్‌పీఎస్ నాయకులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు, టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.



## ఏ ఒక్క ఓటు పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**పాతపాల్వంచ 46 వ డివిజన్లో ఓటర్లకు నోటీసులు అందజేత**

**పాల్వంచ టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:**



ప్రతి ఒక్క ఓటు కూడా ఎంతో విలువైనదని, ఏ ఒక్క ఓటు కూడా పోకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డి.సీ.ఎం.ఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఓటర్ల జాబితా సవరణ (సర్2) లో భాగంగా శనివారం పాత పాల్వంచ లోని 78, 79 పోలింగ్ బూతులలో ఓటర్లకు నోటీసులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓ.లు, బి.ఎల్.ఎ లతో పాటు కొత్వాల, కార్పొరేటర్ విమలాదేవి లు పాల్గొని ఓటర్లకు వివరాలు తెలిపారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... ఓటర్ల నమోదుల సర్ ఫేజ్2 కీలకమైనదని, బి.ఎల్.ఓ తో పాటు బి.ఎల్.ఏ లు విధిగా పాల్గొని, సమాచారం లేని ఓటర్ల వివరాలు తెలపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఫారం 6 ద్వారా ఓటు హక్కు కల్పించేలా కృషి చేయాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎల్.ఓ లు చందార్కర్, రచ్చా వరుణ్, బి.ఎల్.ఏ లు షేక్ ఖాజమియా, మసనం శరత్, కొత్తగూడెం కార్పొరేషన్ 46 వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి వాసుమల్ల సుందర్ రావు, 46 వ డివిజన్ సిపిఐ ఇంఛార్జి షేక్ అబ్దుల్ రహ్మాన్, కాంగ్రెస్ నాయకులు సయ్యద్ యాకూబ్, సయ్యద్ కరీం, గడదేశి ప్రభాకర్, బూసి శ్రీను, యాటా నాని, బాబి, గుడపాటి నాగేశ్వరరావు, కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

ఇటీవల సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్‌లో జరిగిన అ



ఖిలభారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నిర్మాణ మహాసభలో నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యుల తొలి సమావేశం శనివారం శేషగిరిభవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో సభ్యులు నూతన ఆఫీస్ బేరర్లను ఏకగ్రీవంగా ఎన్నికున్నారు. ప్రధాన కారకార్యదర్శిగా ఎస్ కె ఫహీమ్ దాదా (కొత్తగూడెం), అధ్యక్షులుగా అనుముల సాయి (ములకలపల్లి), వర్కింగ్ ప్రెసిడెంట్ గా జర్పుల ఉపేందర్ (లక్ష్మీ మ్దేవిపల్లి), సంయుక్త కార్యదర్శిగా సాధనపల్లి సతీష్ (భద్రాచలం), సహాయ కార్యదర్శులుగా ఎస్ కె ఖయూమ్, బరిగేల భూపేష్, ఎస్ కె చాంద్ పాషా, ఎండి నదీమ్, సొల్లు రవికిరణ్, ఎస్డి జాకీర్, భూక్యా రాజేష్, యాంఢ్ర మహేష్, చంద్రగిరి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా నూనావత్ ఎం నవీన్, నామా వినోద్, ఎస్ డి అమీర్, కొచ్చర్ల రాకేష్, సలిగంటి నవీన్, దారావత్ శ్రీను, యు నాగరాజు, పరిపర్తి రాజు, యెల్లబోయిన నవీన్, సోషల్ మీడియా బాధ్యులుగా అజయ్ తోపాటు 73మందితో యువజన సమాఖ్య జిల్లా నూతన కమిటీ ఏర్పాటైంది.

## రేపు ఐడిఓసీ లో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ మేళా

**కొత్తగూడెం కలెక్టరేట్, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకులు తప్పనిసరిగా ఎఫ్ఎస్ఎస్ఏఐ ఆహార లైసెన్స్ లేదా రిజిస్ట్రేషన్ పొందాలని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ఈ. శరత్ సూచించారు. ఆహార వ్యాపారులకు లైసెన్స్, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ఆగస్టు 31 సోమవారం ప్రత్యేకంగా ఆహార లైసెన్స్ !! రిజిస్ట్రేషన్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాటరింగ్ సంస్థలు, బేకరీలు, స్వీట్ షాపులు, కిరాణా దుకాణాలు, వీధి ఆహార విక్రేతలు, ఆహార తయారీదారులు, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు సహా అన్ని ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మేళాలో ఫోస్కోస్ పోర్టల్ ద్వారా దరఖాస్తు విధానం, లైసెన్స్‌కు సంబంధించిన సందేహాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఫుడ్ సేఫ్టీ అధికారులు మార్గదర్శకత్వం అందించనున్నట్లు తెలిపారు. సురక్షి తమైన, నాణ్యమైన ఆహారాన్ని వినియోగదారులకు అందించడంలో ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ కీలకమని ఈ. శరత్ పేర్కొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను




మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.. జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి నోటీసులు జారీ చేసి యాప్ లో వివరాలు నవీకరించడం జరిగిందని తెలిపారు. నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికల సిబ్బంది, పాల్గొన్నారు.

# ఏఐటియూసి రాష్ట్ర మహాసభలను జయప్రథం చేయండి

**ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు షాబీర్ పాషా**

**కొత్తగూడెం, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

వచ్చేనెల సెప్టెంబర్ 6,7,8 తేదీల్లో కరీంనగర్ లో జరిగే ఏఐటియూసి రాష్ట్ర 4వ మహాసభలను జయప్రథం చేయాలని ఏఐటియూసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఈ మేరకు శనివారం స్థానిక ఏఐటియూసి కార్యాలయం శేషగిరి భవన్లో మహాసభల పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను పాల్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక సంక్షేమ చట్టాను రద్దు చేసి పెట్టుబడి దారీ అనుకూ వర్గాలకు ఊడిగం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్లు ప్రవేశపెట్టారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో




ప్రభుత్వరంగ సంస్థలు కనుమరుగు అవుతాయని, ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు లేకుండాపోయే ప్రమాదం ఉందన్నారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పనిదినం, సంక్షేమ చట్టాలు మొత్తం మసక బారుతున్నాయని అన్నారు. ఈ మహాసభల్లో కార్మిక సంక్షేమ చట్టాలను కొనసాగించు కునేందుకు కనీస వేతనాల ను ప్రభుత్వ రంగ సంస్థల ను కాపాడుకునేందుకు ప్రైవేటీ కరణకు వ్యతిరే కంగా నిర్వహి ంచే పోరాటా లను చర్చించను న్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 750 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి నరాటి ప్రసాద్, కార్యదర్శులు జి నగేష్, భూక్య శ్రీనివాస్, జి వీరస్వామి రేను ఎల్లయ్య గుర్రం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా గోదావరి పుష్కర పనులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఆగష్టు 29 ప్రభాతవార్త:**

వచ్చే ఏడాది 2027 జూన్ జూలై నెలలో జరుగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భద్రాద్రి జిల్లాలోని ఆయా పుష్కర ఘాట్ ల వద్ద భక్తుల సౌకర్యార్థం పుణ్య స్నానాలు ఆచరించేందుకు వీలుగా సదుపాయాల కల్పన పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి హైదరాబాద్ నుండి శనివారం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ హనుమంత రావులు ఆయా జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ప్రభుత్వం సంకల్పించిన దృష్ట్యా, పుష్కర ఘాట్ల వద్ద విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని వారు సూచించారు. ఇప్పటికే ఆమోదం పొందిన పనులను మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను



ఆహ్వానించి తక్షణమే ప్రారంభించాలని అన్నారు. ఈ పనుల పర్యవేక్షణ కోసం తగిన అనుభవం కలిగిన సీనియర్ అధికారిని స్పెషల్ ఆఫీసర్ గా నియమించాలని అన్నారు. భూసేకరణ అవసరమైన పక్షంలో వెంటనే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. పుష్కరాలకు మరో పది నెలల గడువు మాత్రమే మిగిలి ఉన్నందున సదుపాయాల కల్పన పనులను చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని హితవు పలికారు. వారం వారం పనుల ప్రగతిని సమీక్షి స్తూ, నివేదికలు సమర్పించాలని సూచించారు. కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న సందర్భంగా భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ.... జిల్లాలోని భద్రాచలం పుష్కర క్షేత్రం వద్ద భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తు న్నామని తెలిపారు. ఎండోమెంట్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ తదితర శాఖల ఆధ్వర్యంలో పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలోని గోదావరి పరీవాహక ప్రాంతాలైన పర్ణశాల, మోతే పట్టి నగర్ పుష్కర ఘాట్ ఏర్పాటు కోసం క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు, వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు, ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్య తాక్రమంలో చేపట్టాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# భద్రాచలం చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల నగారా

**ఆగస్టు 31లోపు సభ్యత్వ నమోదు తప్పనిసరి**

భద్రాచలం,ప్రభాతవార్త: పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. నూతన అడ్వైజర్ కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. పట్టణంలోని వ్యాపారులు, వివిధ రకాల దుకాణదారులు తప్పనిసరిగా చాంబర్ సభ్యత్వం తీసుకోవాలని కమిటీ పిలుపునిచ్చింది. ఆగస్టు 31వ తేదీని సభ్యత్వ నమోదుకు తుది గడువుగా నిర్ణయించినట్లు వెల్లడించింది. గడువు ముగిసిన అనంతరం కొత్త సభ్యత్వ దరఖాస్తులను స్వీకరించబోమని స్పష్టం చేసింది. వ్యాపారుల ఐక్యత, సంక్షేమం, సమస్యల పరిష్కారానికి చాంబర్ బలమైన వేదికగా నిలవాలని పేర్కొన్నారు. సభ్యత్వ



నమోదు పూర్తయిన వెంటనే వచ్చిన దరఖాస్తులను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించనుంది. నిబంధనల ప్రకారం అర్హులైన సభ్యుల జాబితాను ఖరారు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సెప్టెంబర్ నెలలో ఎన్నికల తేదీని అధికారికంగా ప్రకటిస్తామని వెల్లడించారు. ఈసారి ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తామని కమిటీ స్పష్టం చేసింది. ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల అర్హతలను నిబంధనల ప్రకారం పరిశీలిస్తామని తెలిపారు. అర్హులైన వ్యాపారుల సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. సమర్థవంతమైన నూతన కార్యవర్గం ఏర్పాటుకు ప్రతి వ్యాపారి భాగస్వామి కావాలని కోరారు. వ్యాపారుల ఐక్యతతో పట్టణ అభివృద్ధికి చాంబర్ మరింత క్రియాశీలకంగా పనిచేయాలని ఆకాంక్షించారు. అడ్వైజర్ కమిటీ సభ్యులు యశోద రాంబాబు, ఎజ్జాడ బాబ్జి, తాండ్ర రమణారావు, ఎస్.కె.టి. రాము, చల్లగుల్ల నాగేశ్వరరావు, ఎస్.కె. సలీం పాల్గొన్నారు.

# కొబ్బరి చిప్పలో నాగదేవత కళా వైభవం!

**భోపాల్ నేషనల్ ట్రైబల్ మ్యూజియంలో 'మానస బారి' ప్రత్యేక ప్రదర్శన**

భద్రాచలం, ఆగస్టు 29(ప్రభాతవార్త): పశ్చిమ బెంగాల్ బంకురా జిల్లా జానపద సంప్రదాయానికి ప్రతీకగా నిలిచే 'మానస బారి/మానస ఘాట్' ప్రత్యేక కళా ప్రదర్శన భోపాల్‌లోని ఇందిరాగాంధీ రాష్ట్రీయ మానవ్ సంగ్రహాలయంలో ప్రారంభమైంది. భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ మ్యూజియం డైరెక్టర్ ప్రొఫెసర్ అమితాప్ పాండేతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. కొబ్బరి చిప్పతో రూపొందించిన ఈ అరుదైన కళాఖండం నాగదేవత మానస ఆరాధన, స్థానిక జానపద విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని రాహుల్ తెలిపారు. ఈ కళాఖండాన్ని పశ్చిమ బెంగాల్‌లోని బంకురా జిల్లా కొడకుని గ్రామం నుంచి సేకరించినట్లు మ్యూజియం నిర్వాహకులు



తెలిపారు. జానపద విశ్వాసాలు, మతపరమైన సంప్రదాయాలు, సహజ పదార్థాల సృజనాత్మక వినియోగానికి ఈ కళాఖండం నిదర్శనమన్నారు. బంకురా ప్రాంతం టెర్రకోట, డోక్రా, మట్టి శిల్పాలతో పాటు విభిన్న హస్తకళలకు ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను ఈ ప్రదర్శన ద్వారా ప్రజలకు పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియాన్ని నేషనల్ మ్యూజియం తరహాలో పూర్తిస్థాయి హంగులతో అభివృద్ధి చేస్తామని పీవో రాహుల్ తెలిపారు .గిరిజనుల జీవన విధానం, కళలు, ఆచార సంప్రదాయాలకు మ్యూజియం వేదికగా నిలిచేలా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా ఆగస్టు మాసంలో నిర్వహించే ఈ ప్రదర్శనను రాహుల్ ప్రారంభించడం సంతోషంగా ఉందని ప్రొఫెసర్ అమితాప్ పాండే అన్నారు. ప్రాంతానికో రీతిలో గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతులు విభిన్నంగా ఉంటాయని ఆయన తెలిపారు. అనంతరం నేషనల్ మ్యూజియం డైరెక్టర్, సిబ్బంది ఐటీడీఏ పీవో బి.రాహుల్, సిబ్బందిని ఘనంగా సత్కరించారు. మ్యూజియం అసిస్టెంట్ కీపర్లు డాక్టర్ పి.శంకర్‌రావు, డాక్టర్ సుదీప రాయి, డాక్టర్ రాజేంద్ర జరిమా పాల్గొన్నారు. ఐటీడీఏ అధికారులు వేణు, మధుకర్, వీరాస్వామి, సిబ్బంది సూపల్ శివ తదితరులు హాజరయ్యారు.

## తెలుగు భాషను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హవీలా**

**భావితరాలకు తెలుగు గొప్పతనాన్ని అందించాలి**

**- గిడుగు రామ్మూర్తి పంతులు సేవలు స్ఫూర్తిదాయకం**

భద్రాచలం, ఆగస్టు 29(ప్రభాతవార్త):



తెలుగు భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హవీలా అన్నారు. తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా శనివారం కళాశాల ప్రాంగణంలో వ్యవహారిక భాషా ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ హవీలా మాట్లాడుతూ తెలుగు భాషను నిత్యజీవితంలో విరివిగా ఉపయోగిస్తూ, దాని పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. గిడుగు రామ్మూర్తి పంతులు తన జీవితాన్ని తెలుగు భాష, సాహిత్య అభివృద్ధికి అంకితం చేశారని తెలిపారు. వ్యవహారిక భాష కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీను, బాటనీ విభాగాధిపతి డాక్టర్ నాగ సమీరా, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చిమ్మచీకటిలో ప్రమాదం

**ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన పాల వాహనం!**

**లక్ష్మీదేవిపల్లి జాతీయ రహదారిపై ప్రమాదం**

**- డ్రైవర్‌కు గాయాలు**

**వెలగని సెంట్రల్ లైటింగ్‌పై వాహనదారుల ఆగ్రహం**

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు 29 ప్రభాతవార్త: ప్రధాన జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ వ్యవస్థ ఉన్నప్పటికీ అది వెలగకపోవడం వాహనదారులకు ప్రమాదకరంగా మారుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. చిమ్మచీకటిలో రోడ్డుపై ఆగి ఉన్న లారీ కనిపించక పాల వాహనం ఢీకొట్టిన



ఘటన లక్ష్మీదేవిపల్లి వద్ద చోటుచేసుకుంది. కొత్తగూడెం నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన మార్గంలో లక్ష్మీదేవిపల్లి వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం రాత్రి ఓ లారీ ప్రమాదానికి గురై అక్కడే నిలిచిపోయినట్లు సమాచారం. అయితే రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ పనిచేయకపోవడంతో ఆ ప్రాంతమంతా చీకటిమయంగా మారింది. శనివారం తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో వేగంగా వస్తున్న పాల వాహనం డ్రైవర్‌కు రోడ్డుపై నిలిచివున్న లారీ కనిపించకపోవడంతో బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరటనిచ్చింది. అయితే పాల వాహనం డ్రైవర్‌కు గాయాలైనట్లు తెలిసింది.

**లైట్లు అలంకారానికేనా..?**

జాతీయ రహదారిపై ప్రయాణికుల భద్రత కోసం ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ వెలగకపోవడంపై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఏర్పాటు చేసిన లైటింగ్ వ్యవస్థ కేవలం అలంకారప్రాయంగానే మిగిలిపోతే ప్రజల ప్రాణాలకు బాధ్యత ఎవరిది? అని ప్రశ్నిస్తున్నారు. రాత్రివేళల్లో ఈ మార్గం చిమ్మచీకటిగా మారుతుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు, రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు సరిగా కనిపించడం లేదని వాహనదారులు చెబుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే మరిన్ని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**ప్రమాదం జరగకముందే స్పందించాలి**

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను తక్షణమే పునరుద్ధరించి జాతీయ రహదారిపై నిరంతరం విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు. మరో ప్రాణాంతక ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా, ఇప్పుడే చర్యలు తీసుకుని ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు.



# ఏఐటీయూసీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

## ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు

మణుగూరు ప్రభాతవార్త, ఆగస్టు 29:

ఏఐటీయూసీ నాయకులు తప్పుడు ప్రచారాలు మానుకొని, సింగరేణి కార్మికులకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే నెరవేర్చాలని మణుగూరు ఏరియా ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణంరాజు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు సాధించింది ఏమీ లేనప్పుడు ఏఐటీయూసీ ఎందుకు సంబరాలు చేసుకుంటోందని ఆయన ప్రశ్నించారు. శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని ఐఎన్టీయూసీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను విస్మరించి, నెరవేరని హామీలను నెరవేరినట్లు ప్రచారం చేసుకుంటూ కార్మికవర్గాన్ని మోసం చేయడం తగదని, ఏఐటీయూసీ




నాయకుల తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. మణుగూరు ఏరియా పీకే ఓసీ2 డిప్ సైడ్ గనిని సింగరేణికి కేటాయించడంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేసిన కృషి మరువలేనిదని, ఆయన చూపిన చొరవకు తమ యూనియన్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులను కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు కలిసివెళ్లి ఏఐటీయూసీ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజకుమార్ సన్మానించడం వెనుక ఉన్న వాస్తవాలను కార్మికులు గమనిస్తున్నారని స్పష్టం చేశారు.

ఏఐటీయూసీ నాయకులు ప్రధాన డిమాండ్లను నెరవేర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. ముఖ్యంగా సొంతింటి కల నెరవేర్చడం, రూ. 30 లక్షల వడ్డీ లేని రుణం అందించడం, పెర్క్స్ పై ఆదాయపు పన్ను రీయింబర్స్‌మెంట్ చేయడం ఎన్ 1 నిబంధనను తక్షణమే ఎత్తివేయడం, సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మారుపేర్ల సమస్యను పరిష్కరించడంలో పూర్తిగా ఏ ఐటీయూసీ విఫలమైందని తెలిపారు.

అధికారులు సూచించిన భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించి సింగరేణి సంస్థ అభివృద్ధికి ప్రతి కార్మికుడు సైన్యంలా పనిచేయాలని కృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య యాదవ్, అబ్దుల్ రవూఫ్, సందీప్, తాళ్లూరి రాము, రాజాబాబు, యాకూబ్ పాషా, సతీష్, రత్నం, మహేష్ పాల్గొన్నారు.




# జీఎం (ఫైనాన్స్) ఎన్. చక్రవర్తి పర్యటన



మణుగూరు, ప్రభాతవార్త ఆగస్టు 29:

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో శనివారం సింగరేణి జీఎం (ఫైనాన్స్ అకౌంట్స్) ఎన్. చక్రవర్తి పర్యటించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి జనరల్ మేనేజర్ డి. వెంకట రామారావు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం చక్రవర్తి మాట్లాడుతూ.. సంస్థ ఉజ్వల భవిష్యత్తుకు ఆర్థిక క్రమశిక్షణ, వనరుల సమర్థ వినియోగం, అనవసర ఖర్చుల నియంత్రణ ఎంతో కీలకమని పేర్కొన్నారు. అందరూ సమిష్టిగా కృషి చేసి ఉత్పత్తి, ఉత్పాదకతను పెంపొందించాలని పిలుపునిచ్చారు. చక్రవర్తి అందించిన విశిష్ట సేవలను ఇన్‌చార్జి జీఎం వెంకట రామారావు కొనియాడుతూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు రాంబాబు, ఎస్. రమేష్, మధన్ నాయక్, శ్రీనివాస్, నాగరమేష్, దయాకర్, శివ ప్రసాద్, పి. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

.పినపాక, ప్రభాత వార్త, ఆగష్టు 29.

మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ దిగ్గజం, భారత జాతీయ క్రీడా చరిత్రలో విశిష్ట స్థానం సంపాదించిన మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బహుమతులు అందజేసి అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఉపాధ్యాయులన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని



సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమాలతో విద్యార్థుల్లో ఉత్సాహం నెలకొంది. కార్యక్రమంలో పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ఇ బయ్యారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులునాగయ్య, పీడీలు వీరన్న, వరలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు29:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో శనివారం వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కరస్పాండెంట్, (పర్సనల్ )ఏజీఎం ఎస్ .రమేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు తెలుగు భాషను ప్రేమిస్తూ, అక్షర దోషాలు లేకుండా రాయడం అలవాటు చేసుకోవాలని, భాషపై పట్టు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాషా ప్రాముఖ్యతను తెలిపే నాటికలు, గేయాలను ప్రదర్శించారు. ఈ వేడుకల్లో పాఠశాల హెచ్ఎం ఆర్.కళ్యాణి, సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు ఎం.వేణు, మస్తానయ్య, లక్ష్మి, దయానంద్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29:



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో శనివారం గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ యార్నం చిన్నప్పయ్య మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తెలుగు భాషను ప్రేమించాలని, విద్యార్థులు అక్షర దోషాలు లేకుండా రాయడంపై పట్టు సాధించాలని పిలుపునిచ్చారు. మాతృభాషా వికాసానికి, వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలు అపారమని కొనియాడారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ రమేష్ బాబుతో పాటు అధ్యాపకులు డాక్టర్ పొక్కిలి భాస్కరరావు, డాక్టర్ సాంబమూర్తి, డాక్టర్ అశోక్, శివకుమార్, నాగిరెడ్డి, కారం శిరీష, బూర్గుల సతీష్, సువర్ణ, సోడే నవీన్ కుమార్, స్నేహ, ప్రశాంతి, నరసింహారావు, కవిరాజ్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అశ్వాపురం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక.




అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు29:

అశ్వాపురం మండల కేంద్రంలో అశ్వాపురం ప్రెస్ క్లబ్ కు నూతన కమిటీని ఎన్నుకున్నారు. శనివారం అశ్వాపురం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సమావేశమై నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ములకలపల్లి గోపినాథ్, ఉపాధ్యక్షులుగా మేడవరపు సుదీర్, ప్రధాన కార్యదర్శి గా పర్షబోయిన రాధాకృష్ణ, సహాయ కార్యదర్శిగా కడారి నగేష్, కోశాధికారి గా సాధు అర్జున్ ప్రధాన కమిటీ గా 22 మందిని ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఏకగ్రీవమైన ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షులుగా వెలమ వ్యవహరించనున్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29:

వచ్చే నెల 6, 7, 8 తేదీలలో కరీంనగర్ జిల్లాలో జరిగే ఏఐటీయూసీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన శనివారం మణుగూరు సీపీఐ పార్టీ కార్యాలయంలో జరిగిన ఏఐటీయూసీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లుగా మార్చడాన్ని కార్మికవర్గం తిప్పికొట్టాలని అన్నారు. కార్మిక హక్కుల సాధనకు, సంక్షేమానికి నిరంతరం పోరాడే ఏఐటీయూసీని మరింత బలోపేతం చేయాలని కోరారు. అనంతరం నాయకులు మున్నా లక్ష్మీకుమారి, ఆర్.లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఏఐటీయూసీ సభ్యత్వాన్ని పెంచి, మహాసభలకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కొత్తపల్లి సీతారాములు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో గడ్డం వెంకటేశ్వర్లు, దుర్గాల సుధాకర్, జక్కుల రాజబాబు, తోట రమేష్, బోశెట్టి సంపత్, సతీష్, యాకూబ్, లింగస్వామి పాల్గొన్నారు.

## సీపీఎం సానుభూతిపరుడు మృతి..

కుసుమంచి, ఆగష్టు 29 (ప్రభాతవార్త ) :

సీపీఎం సానుభూతిపరుడు చెరుకుపల్లి వీరస్వామి(90) మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మండలంలోని మల్లేపల్లి గ్రామంలో శుక్రవారం సిపిఎం సానుభూతిపరుడు చెరుకుపల్లి వీరస్వామి మృతి చెందిన విషయం తెలుసుకొన్న డివిజన్ కార్యదర్శి బండి రమేష్ శనివారం మల్లెపల్లి గ్రామానికి చేరుకొని వీరస్వామి భౌతిక కాయం పై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిపిఎం పార్టీకి ఈ ప్రాంతంలో ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మాతరావు, మండల కార్యదర్శి తోటకూర రాజశేఖర్, గ్రామ శాఖ కార్యదర్శి చీర్ల రాధాకృష్ణ, శాఖ సభ్యులు, పార్టీ సానుభూతిపరులు పాల్గొని నివాళులర్పించారు.

# అక్రమ గ్రావెల్ తవ్వకాలను అడ్డుకోవాలి



మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 29:

గుట్ట మల్లారంల రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 49లో గిరిజన ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కేటాయించిన భూమిలో అక్రమంగా గ్రావెల్ తోడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిలో అక్రమంగా గ్రావెల్ తవ్వ కాలనుఅడ్డు కోవాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం వ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తక్షణమే తవ్వకాలను నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. అధికార పార్టీ ఒత్తిళ్లతో కాంట్రాక్టర్లకు ప్రభుత్వ భూములను ధారాదత్తం చేస్తే ప్రజా అవసరాలకు సెంట్ భూమి కూడా మిగలదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ పోశం నరసింహారావు, ముత్యం బాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, ఎడ్ల శ్రీనివాస్, ముదంగుల కృష్ణ, నూకరాపు రమేష్, కాలాగురా శంకర్, జావీద్ పాషా, ఎనిక ప్రసాద్, వావిలాల నర్సయ్య, తురక రాంకోటి, మందరి సతీష్, కారం ముత్తయ్య, భోడా శ్రీను నాయక్, యువజన నాయకులు భోశెట్టి రవి ప్రసాద్, గుర్రం సృజన్, జక్కం రంజిత్, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమం ఉధృతం

**ఇల్లందు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:**




కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం, వేతనాల పెంపు, ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు సెప్టెంబర్ 6న ఖమ్మంలోని రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్న టియుసిఐ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను కార్మికులు పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఇల్లందులోని ఎల్లన్న విజ్ఞాన భవన్‌లో శనివారం జరిగిన టియుసిఐ జిల్లా కమిటీ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ఆర్. మధుసూదన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి షేక్ యాకూబ్ షావలి మాట్లాడుతూ సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు తొమ్మిదేళ్లుగా పెరగకపోవడం శ్రమదోపిడీకి నిదర్శనమన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఒడిశా, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని అసెంబ్లీల్లో తీర్మానాలు చేసిన విధంగానే తెలంగాణలోనూ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని టియుసిఐ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జూన్, జూలై నెలల వేతనాలను వెంటనే చెల్లించాలని కోరారు. మున్సిపాలిటీల్లో పనిచేస్తున్న ట్రాక్టర్ డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు వేతనాల్లో కోత విధించడం సరికాదని, పాత జీవో ప్రకారం పూర్తి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇల్లందు జేకే5 ఓసీ ఎక్స్‌టెన్షన్‌కు అనుమతులు రావడం సంతోషకరమని, వెంటనే పనులు ప్రారంభించి స్థానిక కార్మికులకు ఉపాధి కల్పించాలని నాయకులు కోరారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ తదితర అంశాలపై భవిష్యత్ పోరాట కార్యాచరణను సెప్టెంబర్ 6న జరిగే రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో చర్చించనున్నట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, సహాయ కార్యదర్శులు నూప భాస్కర్, భానోతు రాంసింగ్, జిల్లా కమిటీ సభ్యులు మల్లెల వెంకటేశ్వర్లు, కోరం శాంతయ్య, వేముల గురునాథం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం దాస్ తండా పంచాయతీ పరిధిలోని లచ్చ తండా గ్రామానికి చెందిన మాజీ అక్షర భారతి మండల కోఆర్డినేటర్ మిషన్ భగీరథ విభాగం ఆపరేటర్ బాదావత్ హరిదాసు ఈనెల 21న అనారోగ్యంతో అకాల మరణం చెందడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. శనివారం ఆయన స్వగ్రామమైన లచ్చ తండాలో నిర్వహించిన కర్మకాండల కార్యక్రమానికి హరిదాసు పాఠశాల నాటి మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఒకప్పుడు ఒకే తరగతిలో కలిసి చదువుకుని, భవిష్యత్తుపై వెయ్యి ఆశలతో అడుగులు వేసిన బాల్య మిత్రుడు నేడు తమ మధ్య లేడనే చేదు నిజాన్ని దిగమింగలేక తోటి స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు…రూ. 30,000 ఆర్థిక సాయం అందజేత.. కష్ట కాలంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన స్నేహానికి గుర్తింపు అని నిరూపిస్తూ, 1996 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన క్లాస్‌మేట్స్ అందరూ ఏకమయ్యారు. హరిదాసు కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని, తమ వంతుగా బాధ్యత తీసుకుంటూ రూ. 30,000 ఆర్థిక సహాయాన్ని ఆయన కుటుంబ సభ్యులకు



అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ మానవీయ కార్యక్రమంలో హరిదాసు స్నేహితులు భాను కిరణ్, కనకరాజు, సుమన్, రమేష్, చిన్నేశ్వరరావు, యాదాచారి, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, శంకరాచారి, సతీష్, పొగాకు సతీష్, మల్లీశ్వరి, విజయకుమారి, లీలా ప్రసాద్, శివ కుమార్ తదితరులు పాల్గొని హరిదాసుతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులర్పించారు.

## ఘనంగా మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలు

**వైరా టౌన్ ఆగస్టు 29 (ప్రభాతవార్త)**



రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి మల్లు సూర్య విక్రమాదిత్యకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్ల జీవిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ ఏరియా 100 పడకల హాస్పిటల్‌ను సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి దొడ్డ పుల్లయ్య, జిల్లా నాయకులు పోదిల హరినాథ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, వైరా మండల కాంగ్రెస్ నాయకులు పల్లపు కొండలరావు,తెళ్ళూరి వీరయ్య, షేక్ బాబు జానీ, బొడ్డు కృష్ణ, పువ్వాళ్ళ రాము, బుడిగి వెంకన్న, వేముల కుమార్, వాంకుడోత్ భిక్షా, వేల్పుల వెంకటేశ్వర్లు, దురిశెట్టి నరసింహారావు, షేక్ అజీజ్, వేల్పుల రత్న భరత్, యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు తోటకూర గోపి, సామల కార్తీక్ రెడ్డి, పల్లపు గోపి, తోటకూర నాగరాజు, దుర్గా, దేవుళ్ళ దినేష్, మరియు డాక్టర్స్ డి సి హెచ్ ఎస్ కేశగాని రాజశేఖర్, మారుతి డాక్టర్స్, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ఇద్దరికీ తీవ్ర గాయాలు

**టేకులపల్లి, ప్రభాతవార్త :**

టేకులపల్లి నుండి తుమ్మల చెలక గ్రామానికి వెళ్తున్న ఆటో కి మార్గమధ్యమంలో కోతి అడ్డు రావడంతో ఆటో వాహనం బోల్తా పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి చీమల మురళి పాయం రాధ అను ఇద్దరు వ్యక్తులు టేకులపల్లి నుండి తుమ్మల చెలక వెళ్తున్న క్రమంలో తాను తండా దాటిన తర్వాత రోడ్డుపైకి కోతి అడ్డు రావడంతో ఆటో బోల్తపడి ఈ ఘటనలో చీమల మురళికు తలకు తీవ్రగాయాలు అయ్యాయి రాధా ముఖానికి తీవ్ర గాయం కాగా 108 కు ఫోన్ చేయగా సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకుని గాయపడ్డ వ్యక్తులను ఘటనా స్థలంలోనే అత్యవసర చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు

## ధరల మంటల్లో సామాన్యుడు

### బీజేపీ పాలనలో ప్రజలపై పెరుగుతున్న భారాలు

**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

దేశం లో నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకూ పెరుగుతూ సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరంగా మారుస్తున్నాయని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు శనివారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పప్పులు,నూనెలు, కూరగాయలు,చక్కెర తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండటంతో ప్రతి కుటుంబంపై అదనపు ఆర్థిక భారం పడుతోందని అన్నారు.ప్రజలకు అచ్చే దిన్ తెస్తామని చెప్పి ధరల భారంతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు అంటూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ప్రజల కష్టాలను పట్టించు కోకుండా ధరల నియంత్రణలో విఫలమైన బీజేపీ ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.నిత్యావసర ధరలను తక్షణమే అదుపులోకి తీసుకురావాలని,సామాన్య ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని సా మాన్యుడి గొంతుకగా నిలుస్తాం అన్నారు.




## జిల్లా సదస్సును విజయవంతం చేయండి

**గుండాల, ఆగస్టు 29 ప్రభాతవార్త :**

సంఘటిత, అసంఘటితరంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో జరిగే ఐ ఎఫ్ టి యు జిల్లా సదస్సును కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, గుండాల ఏరియా కమిటీ కార్యదర్శి యాసారపు వెంకన్న పిలుపునిచ్చారు. శనివారం గ్రామపంచాయతీ, బిటిసి,హమాలి, కేజీబీవీ,మిషన్ భగీరథ తదితర కార్మికుల వద్ద నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికులకు నెలకు 26వేల రూపాయలు వేతనం ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు మెరుగుపరచాలని, హమాలి,మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ,అంగన్వాడీ,మిడ్ డే మీల్స్,మిషన్ భగీరథ వర్కర్లకు కనీస వేతనాలు,చట్టబద్ధ హక్కులు అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అన్ని రంగాల్లో కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఫ్రీ బస్సు వల్ల నష్టపోయి నఆటో కార్మికులకు ప్రభుత్వం నెలకు 10వేల రూపాయల జీవనభృతి కల్పించాలని సెప్టెంబర్ 1న కొత్తగూడెంలో జరిగే సదస్సుకు ఐ ఎఫ్ టి యు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ రైతు స్వరాజ్య వేదిక అధ్యక్షులు కన్నెగంటి రవి తదితరులు హాజరై ప్రసంగిస్తారని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో గడ్డం నాగేష్,బానోతు చంద్యా,చేబోతు రవి, మెంతిని నాగేష్,చింత నర్సన్న,సట్టు ధన్ రాజ్,ఆవుల సదానందం, మాచర్ల రాకేష్, కోండ్రు శైలజ పాల్గొన్నారు.

## ఫారం ఫండ్స్ పనులను పరిశీలించిన డిఆర్డిఓ



**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండలం లోని రోలపాడు లచ్చగూడెం గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఫారం ఫండ్స్ పనులను పరిశీలించిన కుట్టదం జిల్లా అడిషనల్ కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విద్యా చందన గ్రామపంచాయతీలలో 80 మంది కూలీల ఉపాధి పనులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు ప్రతి గ్రామపంచాయతీలో కనీసం ఐదు నుంచి ఆరు ఫారం ఫండ్స్ ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీదేవి ఏపీఓ కాలంగి శ్రీనివాస్ సర్పంచులు గ్రామపంచాయతీ కార్యదర్శులు టీఏ లు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాద బాధితుడిని పరామర్శించిన అచ్చమ్మ



**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం కెప్టెన్ బంజర గ్రామానికి చెందిన బ్రహ్మాచారి ని స్థానిక సర్పంచ్ ఆరెం అచ్చమ్మ శనివారం పరామర్శించారు.ఇటీవల ప్రమాదానికి గురై హాస్పటల్‌లో చికిత్స తీసుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న సర్పంచ్ బ్రహ్మాచారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితి తిని అడిగి తెలుసుకుని త్వరగా పూర్తిగా కోలుకో వాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ప్రజల కష్టసుఖాల్లో తోడుగా నిలవడమే బాధ్యతగా భావిస్తూ సర్పంచ్ ఆరెం అచ్చమ్మ ముందుకు సాగుతున్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ఎస్ నిరసన

**బిఆర్ఎస్ లో గ్రూపులు లేవు..**
**.అంతా కెసిఆర్ గ్రూపే..**
**.పార్టీ ఆదేశాల మేరకే మెచ్చాతో ప్రయాణం**
**తాటి బిఆర్ఎస్ పార్టీ నాయకులే**
**పార్టీ టికెట్ ఎవరికీ ఇచ్చినా బిఆర్ఎస్ గెలుపు కోసం పని చేస్తా : మెచ్చా**
**పార్టీ లైన్ దాటితే చర్యలే: బిఆర్ఎస్ సర్ ఇంచార్జ్ వెంకటరమణ**




దమ్మపేట రూరల్ ఆగస్టు 29 ప్రభాత వార్త

:అశ్వారావుపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీలో గ్రూపులు లేవని అంత కేసిఆర్ గ్రూపేనని సర్ ఇంచార్జ్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు అధ్యక్షతన దమ్మపేట వినాయక ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజులు అసమర్ధ పాలన, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో వైఫల్యం, అవినీతి ఆరోపణలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు భారత రాష్ట్ర సమితి చేపట్టనున్న వారం రోజుల ప్రత్యేక కార్యచరణను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట సర్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుంచి వరుసగా ఏడు రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు ముందు ఉంచాలని సూచించారు.పార్టీ ఆదేశాల మేరకు నియోజకవర్గ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, కార్యవర్గ సభ్యులకు దిశ నిర్దేశం చేశారు. వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు దాటిన ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రధాన ప్రతిపక్షం గా బిఆర్ఎస్ ప్రజల ముందు ఎండకట్టాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. వారం రోజులపాటు వివిధ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ 2న కాంగ్రెస్ పార్టీ హామీల మోసాన్ని భారీ ఫ్లెక్సీలతో ప్రదర్శనతో పాటు 420 హామీల అంశాన్ని ప్రధానంగా ప్రచారం చేయాలని సూచించారు. మూడో తేదీన రైతాంగ సమస్యలు, రైతు కూలీలు, వ్యవసాయ దారులతో, ప్రత్యేక సదస్సులు నిర్వహించాలని, 4న మహిళలు, వికలాంగులు, తదితర వర్గాలతో హామీల అమలు కాకపోవడానికి ప్రజల్లోకి తీసుకెళ్లాలి అన్నారు. 5న విద్యార్థులు, యువత సమస్యలపై పోరాట కార్యక్రమాలు, 6న నియోజకవర్గ సమస్యలపై ర్యాలీ, 7న జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల అసంతృప్తిని వినతి పత్రాలు అందించి ప్రజలకు తెలియజేయాలన్నారు. అలాగే బిఆర్ఎస్ పార్టీలో వర్గాలు లేవని అంతా కెసిఆర్ పక్షమేనన్నారు. పార్టీ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే మెచ్చాతో కలిసి ప్రయాణం చేస్తున్నామన్నారు. సీనియర్ నాయకులు మాజీ ట్రైకాన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు పార్టీ కోసం కష్టపడుతున్నారని తెలిపారు. ఎవరైనా కెసిఆర్ ముఖ్యమంత్రిని చేయడం కోసమే పని చేయాలని పార్టీ లైన్ దాటితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా గెలుపు కోసం పనిచేస్తానని మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్‌లో అశ్వారావుపేటకు ప్రథమ స్థానం



అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:

క్రీడా ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో నిర్వహించిన 18వ ఈషా గ్రామోత్సవం గ్రామీణ క్రీడా ప్రోత్సాహ వేదిక ఆధ్వర్యంలోని రూరల్ ప్రీమియర్ లీగ్ 2026 లో అశ్వారావుపేట నియోజకవర్గం సత్తా చాటింది. రాష్ట్ర స్థాయిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో అశ్వారావుపేట మండలం ఆసుపాక గ్రామానికి చెందిన క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు. దీంతో వారు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ జాతీయ స్థాయికి ఎంపికైన ఆసుపాక గ్రామ క్రీడాకారులను అభినందించి ఘనంగా సన్మానించారు. రాష్ట్ర స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకువచ్చిన క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని వారికి సరైన ప్రోత్సాహం అవకాశాలు లభిస్తే రాష్ట్రజాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి ఎదగగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జాతీయ స్థాయి పోటీల్లో కూడా అశ్వారావుపేట నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఆసుపాక క్రీడాకారులు సాధించిన ఈ విజయం నియోజకవర్గంలోని ఇతర గ్రామాల యువతకు స్ఫూర్తిదాయకమని తెలిపారు యువత చెడు వ్యసనాలకు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# 38వ గణపతి నవరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట పట్టణంలోని బస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్నశ్రీ లక్ష్మిగణపతి ఆలయ 38వ గణపతి నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఈ మేరకు దమ్మపేట మండలంలోని గండుగులపల్లిలో ఎమ్మెల్యే నివాసంలో జారె ఆదినారాయణ చేతుల మీదుగా ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి వలువురికి అందజేశారు. ఇదిలా ఉండగా లక్ష్మి గణపతి ఆలయ నూతనఅధ్యక్ష కార్యదర్శులను కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కర్పూరపు సత్యనారాయణ, కార్యదర్శిగా గొట్టాపు వెంకట అప్పారావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సమాజంలో శాంతి సోదరభావం పెంపొందించాలి



దమ్మపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:

మండలంలోని అంకంపాలెం సీయోను ప్రార్థనా మందిరంలో షాలేము బహుజన మండల పాస్టర్స్ ఫెలోషిప్ నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శపాల్గొన్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ సమాజంలో శాంతి సేవా భావం సోదరభావం పెంపొందించడంలో పాస్టర్లు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఆధ్యాత్మిక మార్గదర్శకత్వంతో పాటు సామాజిక సేవలోనూ పాస్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సంఘంలో గౌరవ సలహాదారుగా కొనసాగుతున్న నిరీక్షణ రావుకి ఆర్థిక ప్రోత్సాహంతో పాస్టర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన వస్త్రాలు హెల్మెట్లు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల షాలేము బహుజన కమిటీ పాస్టర్లు, అంకంపాలెం సర్పంచ్ మోకాళ్ళ గురు మూర్తి, హైకోర్టు అడ్వకేట్ పెనుబల్లి రమేష్, యూత్ కాంగ్రెస్ దమ్మపేట మండల అధ్యక్షులు పాస్టర్ కాకా రమేష్. విశ్వాసులు పాల్గొన్నారు.




# ఉచిత పశు వైద్య శిబిరం

దమ్మపేట రూరల్ ఆగస్టు 29 ప్రభాతవార్త



:మండల కేంద్రంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు శనివారం ప్రారంభించారు. రమాదేవి మాట్లాడుతూ పాడి రైతులు పశువుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేసి ఉచిత వైద్య శిబిరంలో గేదెలు, ఆవులు, గొర్రెలకు పరీక్షలు నిర్వహించారు. మేకల, గొర్రెల పెంపకం దారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పశువులకు ముందస్తు టీకాలు వేయించుకోవాలని పశు వైద్యాధికారిని డాక్టర్ తేజ రాణి సూచించారు. ఈ కార్యక్రమంలో చిసెట్టి మురళీధర్,చిట్టిబాబు, సత్యనా రాయణ, వైద్యులు నాగుపల్లి పివిసి డాక్టర్ వై. సాంబ బాబు, బసవైద్య సిబ్బంది ఎం మోహన్ రావు, ఎస్.కె షరీఫ్ పాషా, ఎం సుధీర్, రైతులు పాల్గొన్నారు.

# నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి: జారె

దమ్మపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త:



గంగారం సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన 26వ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్‌తో కలిసి హాజరై విద్యార్థులకు అభినందనలు తెలిపారు జారె మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు తమ చదువును కేవలం ఉద్యోగం సాధించేందుకు మాత్రమే పరిమితం చేయకుండా నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని సమాజ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ టెక్నాలజీపై అవగాహన క్రమశిక్షణ పట్టుదల ఎంతో ముఖ్యమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం తో పాటు అధ్యాపకులను ఈ సందర్భంగా అభినందించారు.

# కళాకారుడికి రూ.5వేల ఆర్థిక సహాయం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:




అశ్వారావుపేట లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని దొంతికుంట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడికి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. కళాకారుడు మల్లేష్ లివర్, కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం కోరుతూ లయన్స్‌క్లబ్‌ను ఆశ్రయించారు. ఆయన పరిస్థితి తెలుసుకున్న క్లబ్ సభ్యులు స్పందించి వైద్య సహాయం కోసం రూ.5వేల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు, బల్మూరి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీస్ దాడులు
# రూ.1,22,310ల నగదు స్వాధీనం

అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 29 ప్రభాతవార్త:

మండలంలో చట్టవిరుద్ధంగా ఆడుతున్న పేకాట స్థావరంపై శనివారం అశ్వారావుపేట, టాస్క్ ఫోర్స్ పోలీసుల సంయుక్త దాడి నిర్వహించారు. మండలంలోని వేదాంతపురం గ్రామ శివారులో గల అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.1,22,310 రూపాయల నగదు, రెండు కార్లు, 16 మోటార్ సైకిల్, 16 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోగా మరి కొంతమంది పరారీలో ఉన్నట్లు ఎసఐ యయాతి రాజు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎసఐ తెలిపారు.




# ఖమ్మం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా అబ్బూరి నరహరి ఏకగ్రీవం

**వైరా టౌన్ ఆగస్టు 29 (ప్రభాతవార్త)**

ఖమ్మం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా నియమితులైన వైరా నియోజకవర్గం, కొణిజర్ల మండలం గోపవరం గ్రామపంచాయతీ సర్పంచ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అబ్బూరి నరహరి శనివారం శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ని శాలువాతో సత్కరించి తనకు లభించిన బాధ్యతపై కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అబ్బూరి నరహరి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లాలోని సర్పంచులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన ప్రతి సర్పంచ్‌కు



ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. తనకు ఈ పదవి దక్కేందుకు సహకరించిన శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు , పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి , మరియు సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, అలాగే వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వానికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని అబ్బూరి నరహరి తెలిపారు. జిల్లాలోని సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సర్పంచుల హక్కులు, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తానని ఈ సందర్భంగా అబ్బూరి నరహరి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ సర్పంచులు, కాంగ్రెస్ అధ్యక్షులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, పీసీసీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మహనీయుల సేవలు చిరస్మరణీయం.

**ఏన్కూరు,ఆగస్టు 29, ప్రభాతవార్త**

:మండల కేంద్రమైన ఏన్కూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పుర స్కరించుకొని తెలుగు భాషా దినోత్సవాన్ని..హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు వెంకట రామమూర్తి..మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటాలను పూలమాలలతో అలంకరించి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారి జీవిత విశేషాలను..తె లుగు భాషాభివృద్ధికి గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషిని..క్రీడా రంగానికి మేజర్ ధ్యాన్‌చంద్ అందించిన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం మాట్లాడుతూ..తెలుగు భాష అ భివృద్ధికి గిడుగు వెంకట రామమూర్తి చేసిన సేవలు చిరస్మరణీయమని ఆయన అన్నారు.అదే విధంగా మేజర్ ధ్యా న్‌చంద్ క్రీడా రంగంలో దేశానికి



అందించిన సేవలు యువతకు స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థిని విద్యార్థులు మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయనసూ చించారు.మేజర్ ధ్యాన్ చంద్ క్రీడల ద్వారా..విద్యార్థులు మానసిక శరీర ఆరోగ్యంపై పెంపొందించుకోవచ్చు అని ఆ యన సూచించారు.అనంతరం విద్యార్థిని..విద్యార్థులకు 2000 రూపాయలు విలువ చేసే తెలుగు కాపీ పుస్తకా లను ఆయన పంపిణీ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గతంలో ఉచిత పాఠ్యపుస్తకాలు..మ రియు ఉచిత నోట్ బుక్స్ ఇవ్వడం జరిగింది.దానిలో భాగంగా..ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఇస్తు న్న



వెల్కమ్ కిట్ లో భాగంగా..ఉచిత కాలేజీ బ్యాగులు పంపిణీ చేశారు.అదే విధంగా తెలుగు దినోత్సవం సందర్భ గా..కళాశాలలో తెలుగు ఉపన్యాసకు రాలు..బి రమాదేవి ని..రసాయన శాస్త్ర అధ్యాపకులు స్పోర్ట్స్ ఇన్చార్జి జీ. కృష్ణ ప్రసాద్ ని శాలువాలతో సన్మానాలు చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుందర్, కృష్ణ ప్రసాద్, బాబూలాల్, రామారావు, వెంకటేశ్వరరావు,విజయలక్ష్మి, నరసింహారావు,రమాదేవి, కిషోర్ బాబు, రాజన్న,సాంబశి వరావు, నవీన్ కుమార్, కవిత,బోధ నేత్ర సిబ్బంది నందకిషోర్, లావణ్య, విద్యార్థిని..విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో ఉత్సాహంగా గిరిజన ఉద్యోగులు..ఉపాధ్యాయులు.

**ఏన్కూరు,ఆగస్టు 29, ప్రభాత వార్త :**

భద్రాద్రి..కొత్తగూడెం జిల్లాలోని ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో గిరి జన ఉద్యోగులు..ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. 29/08/2026..30/08/2026 తేదీలు రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీలు పాల్వంచలోని కిన్నెరసాని స్పోర్ట్స్ క్రీడా మైదానంలో కొనసాగుతు న్నాయి.పలు క్రీడాంశాల్లో హోరాహోరీ పోటీలు..వాలీబాల్..క్రికెట్..షటిల్ బ్యాడ్మింటన్.. మహిళల చెస్..క్యారమ్స్.. టెన్నికాయిట్ తదితర క్రీడాంశాల్లో ఉద్యోగులు.. ఉపాధ్యాయులు తమ ప్రతిభను చాటుతున్నారు.ఖమ్మం జిల్లాకు చెందిన ఉద్యోగులు..ఉపాధ్యాయులు (క్రీడాకారు లు) పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పోటీల్లో తలపడుతున్నారు.క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి



రాహుల్..క్రీడా పోటీలను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ ప్రారంభించారు.అనంతరం ఉమ్మడి జిల్లాల నుంచి వచ్చిన క్రీడా కారులను ఆయన పరిచయం చేసుకున్నారు.క్రీడాకారులతో ముచ్చటిస్తూ పోటీలకు సంబంధించిన వివరాలను అ డిగి తెలుసుకొని..క్రీడలను ఆయన ప్రారంభించారు. క్రీడలతో ఉద్యోగుల్లో స్నేహభావం.. ఉత్సాహం..ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ మాట్లాడు తూ..ఉద్యోగులు..ఉపాధ్యాయుల్లో క్రీడాస్ఫూర్తిని పెం పొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని ఆయన అన్నారు.క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు.పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్న ఉద్యోగు లు..ఉపాధ్యాయులను ఆయన అభినందించారు.ఈ క్రీడా పోటీల సందర్భంగా కిన్నెరసాని స్పోర్ట్స్ మైదానంలో సందడి నెలకొంది.వివిధ క్రీడాంశాల్లో క్రీడాకారులు గెలుపే లక్ష్యంగా ఉత్సాహంగా పోటీపడుతున్నారు.ఈ పోటీలలో ఖమ్మం జిల్లా నుండి ఏసీఎంవో ఎల్ రాములు,పీడీలు ఎన్ శంకర్ రావు,బి సక్రాం,జె రామారావు,సుస్మిత,సతీష్,క్రీ డాకారులు డిఎస్ నాగేశ్వరరావు,బి రాందాస్,రమేష్,నామాల శ్రీనివాస్,జై శ్రీనివాస్,జి భారతి,అశ్విని,ఎం శివ,ఏ సే న,జి నాగేశ్వరరావు,మోహన్,కిషన్,కృష్ణ,వీరన్న,జె నాగేశ్వరరావు, సక్రు, భావు చంద్, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యాలయంలో తెలుగు భాషా దినోత్సవం

**కారేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త**

సింగరేణి మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, కళాశాలలో శనివారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రత్యేక అధికారిని జీ.ఝాన్సీ సౌజన్యతో కలిసి ఉపాధ్యాయులు,విద్యార్థులు పాఠశాల డైరెక్టర్ వ్యవహారిక భాష ఉద్యమ పితామహుడు, భాషావేత్త గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ.. తెలుగు భాష వ్యవహారిక రూపం రావడానికి గిడుగు వారి కృషి ఎనలేనిదన్నారు. తల్లి లాంటి తెలుగు భాషను మనం ఎప్పటికి మరవరాదన్నారు. తెలుగు భాష గ్రాంధిక రూపం నుంచి వ్యవహారిక రూపం రావడానికి గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన కృషి మరవరాదన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

**కారేపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త**



వర్షాకాలంలో ప్రజలు సీజనల్ వ్యాధులు బారిన పడకుండా పంచాయితీలో ప్రధాన రహదారి మార్గాల మరమ్మత్తులతోపాటు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించామని గిద్ద వారి గూడెం గ్రామ సర్పంచ్ వీసాల వెంకటేశ్వర్లు అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో శనివారం సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రమేష్ పర్యవేక్షణలో వైద్య గ్రామపంచాయతీ సిబ్బందిపారిశుధ్య పనులతో పాటు మురికి నీరు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడంతో పాటు ఇంటింటికి తిరుగుతూ అవగాహన కల్పించారు..ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ప్రధాన రహదారి మార్గాలపై వరద నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు .. గ్రామస్తులు ఇళ్లలో నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది చేస్తున్న పనులకు ప్రజల సహకారం ఉండాలన్నారు. వర్షాకాలం వచ్చిందంటే రహదారుల ప్రక్కన వరదనీరు ఆగిపోవడంతో ఇబ్బందికరంగా మారేది అన్నారు. వరద నీరు తొలగించడమే కాకుండా మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటు న్నామన్నారు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచే స్తున్నట్లు తెలిపారు. పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనతోపాటు అంతర్ రహదారులకు సీసీ నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. వార్డుల వారీగా సమస్యలను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక కు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్లకు దరఖాస్తు గడువు పెంచాలి.

**కారేపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త**

ఆసరా పెన్షన్లకు దరఖాస్తు గొడవనుఆగస్టు 30 నుండి సెప్టెంబర్ 20 కు పెంచాలి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు భూక్య శివ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన కారేపల్లి లో శనివారం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పెన్షన్లకు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటన చేసినప్పటికీ ఆగస్టు నెలలో ఎక్కువ రోజులు సెలవు రావడం సంబంధిత అధికారులు అందుబాటులో లేదని అన్నారు. ఎం.ఆర్.ఓ ఆస్ఐ జిపిఓ సంబంధిత అధికారులు లబ్ధిదారులకు వేరే వేరే కారణాలు రీత్యా అందుబాటులో లేకపోవడం మీ సేవ కేంద్రాల వద్ద సాఫ్ట్వేర్ సిగ్నల్ సరిగా రాలేదన్నారు. దీంతో సర్వర్ డన్ కావడం తద్వారా జిల్లా వ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా లక్షల మందికి అన్యాయం జరిగే ప్రమాదం ఉన్నదని జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేసి ఆసరా పెన్షన్లకు గడువును పెంచాలని ఆగస్టు 30న చివరి తేదీని సెప్టెంబర్ 20 కు మార్చాలని అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.

## టేకు చెట్లు నరికివేతపై డి ఆర్ ఓ విచారణ

**కారేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త**



సింగరేణి మండల కేంద్రంలో గల పట్టా భూమిలో నరికి వేసిన టేకు చెట్లపై అటవీశాఖ టాస్క్ ఫోర్స్ డీఆర్ ఏ.నాగ మణి శనివారం విచారణ చేపట్టారు. కారేపల్లి గ్రామానికి చెందిన మన్నేపల్లి జయ తన భూమిలో గల 30 టేకు చెట్లను గుట్టుచప్పుడు కాకుండా కారేపల్లికి చెందిన ఓ కలప వ్యాపారి నరికి వేశాడని జిల్లా ఫారెస్ట్ అధికారికి ఫిర్యాదు చేసింది. అందులో భాగంగా డి ఎఫ్ ఓ ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ డీఆర్ఏ నాగమణి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ బి.ఏడుకొండలు, బీట్ ఆఫీసర్ ఆర్.ప్రసాద్, స్థానిక బీట్ ఆఫీసర్ బి.రవి, శ్రీకాంత్ చెట్లు నరికిన ప్రదేశాన్ని పరిశీలించారు. దర్యాప్తు పూర్తి విచారణ నివేదికను డీఎఫ్ఎకు అందజేయనున్నట్లు డీఆర్డీ తెలిపారు.

# అతిథి అధ్యాపకుల దరఖాస్తులకు ఆహ్వానం

సత్తుపల్లి ఆగస్టు 29 ప్రభాతవార్త

సత్తుపల్లి ప్రభుత్వజేవియర్ డిగ్రీ కళాశాల నందు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపట్టేందుకు గాను అతిథి అధ్యాపకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి శనివారం ఒక ప్రకటన ద్వారాతెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషనర్ వారి ఉత్తర్వుల మేరకు 2026 27 సంవత్సరానికి గాను కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ (01)కామర్స్(01)



పోస్టులకు సంబంధించిన అతిథి అధ్యాపకుల నియామకాలు డెమో ఇంటర్వ్యూ పద్ధతి ద్వారా చేపట్టనున్నట్లు తెలియజేశారు.అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టు పీజీలో 55శాతం మార్కులు ఎస్సీ ఎస్టీ దివ్యాంగులు 50 శాతం మార్కులు కలిగి ఉండాలని నెట్/ సెట్/ పి హెచ్డీ అర్హత కలిగిన వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కళాశాల కమిషనర్ నిబంధనలమేరకునియామక ప్రక్రియ ఉంటుందని ఆసక్తి గలఅభ్యర్థులు 01092026 మంగళవారం సాయంత్రం నాలుగు గంటల లోపు పూర్తి బయోడేటా తో పాటు జిరాక్స్ సర్టిఫికెట్స్ జతచేసిన అప్లికేషన్ జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల సత్తుపల్లి నందు సమర్పించగలరని అన్నారు.




# పెద్దబోయిన దుర్గావాణి మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సండ్ర సంతాపం

కల్లూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త



కల్లూరు మండలం, పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు పెద్దబోయిన నారాయణరావు సతీమణి పెద్దబోయిన దుర్గావాణి (40) కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య చరవాణి ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి , తీవ్ర సంతాపం ప్రగాఢ సానుభూతి తెలిపారు. పెద్దబోయిన దుర్గావాణి మృతి పట్ల కల్లూరు మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పలువురు ప్రముఖులు తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దుర్గావాణి అంతిమ సంస్కరణ కార్యక్రమం నేడు (ఆదివారం) ఉదయం వారి స్వగృహం పుల్లయ్య బంజర గ్రామం లో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

# సింగరేణిలో కార్మిక సంఘాల హామీల అమలు ఎక్కడ..?

**గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల తీరుపై టీబీజీకేఎస్ తీవ్ర విమర్శలు**

**సెప్టెంబర్‌లోగా లాభాలు ప్రకటించి 40 శాతం వాటా ఇవ్వాలి**

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:

సింగరేణిలో గుర్తింపు ప్రాతినిధ్య కార్మిక సంఘాలు రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జిమ్మిక్కులు చేస్తున్నాయని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కాపు కృష్ణ తీవ్రంగా విమర్శించారు. కొత్తగూడెంలోని టీబీజీకేఎస్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎన్‌టీయూసీ 36 హామీలు, ఏఐటీయూసీ 48 హామీలు ఇచ్చాయని, రెండు సంవత్సరాల ఎనిమిది నెలలు కావస్తున్నా కార్మికులకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్మికులను ఆకట్టుకునేందుకు కొత్త ప్రకటనలు చేస్తున్నారని విమర్శించారు. అనర్హత కేసుల్లో 80 నుంచి 90 శాతం వరకు పరిష్కారం చూపడంతో పాటు సుమారు 14 వేల మందికి వారసత్వ ఉద్యోగాలు కల్పించిన ఘనత టీబీజీకేఎస్‌కు, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు దక్కుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మూడు వైద్య బోర్డులు నిర్వహిస్తామని హామీ ఇచ్చిన ఏఐటీయూసీ, రెండేళ్లకుపైగా కాలంలో పరిమిత సంఖ్యలోనే వైద్య బోర్డులు నిర్వహిస్తూ 10 నుంచి 15 శాతం వరకు మాత్రమే అనర్హత కేసులకు పరిష్కారం చూపుతోందని విమర్శించారు. ప్రస్తుతం సింగరేణిలో అధికారులు, ఉద్యోగులు, కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడ్డెక్కి ఆందోళనలు, నిరాహార దీక్షలు చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాపు కృష్ణ అన్నారు. జేఏఈటీల ప్రమోషన్ల కోసం రోడ్డెక్కి నిరాహార దీక్షలు చేయాల్సి రావడం గతంలో ఎన్నడూ లేని పరిస్థితికి నిదర్శనమన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఏఐటీయూసీ ఆర్‌ఎల్‌సీకి సమ్మె నోటీసు ఇవ్వడం కార్మికుల సమస్యల పరిష్కారం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆరోపించారు. కార్మికులకు 250 గజాల ఇంటి స్థలం, రూ.20 లక్షల వడ్డీలేని రుణాలు, మారుపేర్ల సమస్య పరిష్కారం వంటి హామీలు కూడా అమలుకు నోచుకోలేదని కాపు కృష్ణ విమర్శించారు. వేతనాలపై ఆదాయపు పన్ను రద్దు చేస్తామని హామీ ఇచ్చి రెండున్నరేళ్లలో కేవలం రెండు సమావేశాలు నిర్వహించడం మినహా కార్మికులకు ఆర్థికంగా ఎలాంటి ప్రయోజనం చేకూరలేదన్నారు. సింగరేణి లాభాలను సెప్టెంబర్‌లోగా ప్రకటించి వచ్చిన మొత్తం లాభాల్లో కార్మికులకు 40 శాతం లాభాల వాటా ఇవ్వాలని కాపు కృష్ణ డిమాండ్ చేశారు. కార్మికుల శ్రమతో సంస్థకు లాభాలు వస్తున్నందున ఆ లాభాల్లో వారికి న్యాయమైన వాటా కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శ్రీనివాస్ రావు, రాజశేఖర్, కె. విజయ్ కుమార్, కంచర్ల శ్రీనివాస్, మారపాక తిరుపతి, రవి వర్మ, సూర్యనారాయణ, ఎన్. వెంకట రెడ్డి, ఎన్. శంకర్ ,శ్రవణ్, జి. దేవా సింగ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగ సమస్య పరిష్కారానికి పాలకులు చర్యలు చేపట్టాలి

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:

నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్యలు చేపట్టి యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అనుముల సాయి ఎస్కే ఫహీమ్ దాదా అన్నారు. శనివారం సిపిఐ కార్యాలయం శేషగిరి భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ,ప్రభుత్వ శాఖల్లో వేలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, దీంతో సకాలంలో ప్రజాసేవలు ముందుకు సాగడం లేదన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ను ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలుపుకోడం లేదని, ఏటా 2 లక్షల ఉద్యోగాల భర్తీ, నెలకు రూ.4వేల నిరుద్యోగ భృతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ నిరుద్యోగ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారని, ఆ విధానాలు మానుకోవాలన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, జిల్లాలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువత నిరుద్యోగ సమస్యను రూపు మాపాలాన్నారు. పేద నిరుద్యోగులు కోసం ప్రభుత్వం ఉచిత కోచింగ్ సెంటర్లు, స్టడీ హాల్స్, లైబ్రరీలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సాధనపల్లి సతీష్ ఎస్కే ఖయ్యూమ్ భూపేష్ ఎండి నాదీమ్ రవికిరణ్ కొచ్చర్ల రాకేష్ నలిగంటి నవీన్ అజయ్ రసూల్ అమీర్ మాణిక్యాల వినయ్ సాయి తదితరులు పాల్గొన్నారు.




# భీమా శ్రీధర్ జన్మదిన వేడుకలకు భారీ ఏర్పాట్లు

**ముఖ్య అతిథిగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:

టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు భీమా శ్రీధర్ జన్మదిన వేడుకలు ఆదివారం కొత్తగూడెంలో ఘనంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధితో పాటు స్థానిక మండలాలు, నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరానున్నట్లు సమాచారం. వెయ్యి నుంచి 1,500 మంది వరకు వేడుకల్లో పాల్గొనే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వేడుకలకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జన్మదిన కేక్‌ను కట్ చేయనున్నారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భీమా శ్రీధర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలపనున్నారు. జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీలు, శుభాకాంక్షల కార్యక్రమాలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. భీమా శ్రీధర్ జన్మదిన వేడుకలు రాజకీయంగా కూడా ప్రత్యేక ప్రాధాన్యత సంతరించుకోవడంతో కొత్తగూడెంలో ఆదివారం పార్టీ శ్రేణుల సందడి నెలకొననుంది.

# నర్సయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 29 ప్రభాతవార్త:

సిపిఐ, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మేరుగు నర్సయ్య మృతి ప్రజా, కార్మిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణం, మధురబస్తీకి చెందిన నర్సయ్య (70) అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న సాబీర్ పాషా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి నివాసానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించారు. నర్సయ్య భౌతికకాయంపై పార్టీ ఎర్రజెండాను ఉంచి, పూలమాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సతీమణి, మహిళా సమాఖ్య పట్టణ నాయకురాలు మెరుగు సరోజతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ.. నర్సయ్య జీవితాంతం కార్మికుల హక్కుల కోసం, పేదల సమస్యల పరిష్కారం కోసం నిస్వార్థంగా పోరాడారని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజా సమస్యలపై ఎన్నో ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్న నిబద్ధత కలిగిన నాయకుడని గుర్తుచేశారు. ఆయన చూపిన ఉద్యమ బాటలోనే కార్మిక వర్గ సమస్యలపై పోరాటాలను ముందుకు తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. నివాళులర్పించిన వారిలో నాయకులు రేసు ఎల్లయ్య, దారా లక్ష్మి, వంగ వెంకట్, డి శేషయ్య, లింగేశ్, జోసెఫ్, నల్లా శ్రీను, పిడుగు శ్రీనివాస్ తదితరులు వున్నారు.

# పంటల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

**కూసుమంచి, ఆగస్టు 29 (ప్రభాతవార్త ) :**

డిజిటల్ క్రాప్ సర్వేలో పంటల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, ప్రతి రైతు పంట వివరాలను తప్పులేకుండా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య సూచించారు. శనివారం గురవాయిగూడెం గ్రామంలో డిజిటల్ క్రాప్ సర్వే వాలంటీర్ వెంకటేష్ నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను ఆయన పరిశీలించి, తగు సూచనలు చేశారు. రైతులు పండించిన పత్తి, వరి, పెసర తదితర పంటల వివరాలను సక్రమంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. పంట ఉత్పత్తులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే సమయంలో రైతుల వివరాలు, పంట వివరాలు సరిగా నమోదు కాకపోతే నష్టపోయే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అందువల్ల



పంటల నమోదు సమయంలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో వివరాలను నమోదు చేయాలని వాలంటీర్లను ఆదేశించారు. రైతులు తమ గ్రామాల్లో పంటల వివరాలను నమోదు చేస్తున్న వాలంటీర్లను సంప్రదించి, తమ పంట వివరాలు తప్పులేకుండా నమోదయ్యాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. వాలంటీర్లు త్వరితగతిన రైతుల పంట వివరాల నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఎప్పటికప్పుడు వాలంటీర్లతో మాట్లాడి, వారికి ఎదురవుతున్న సందేహాలను నివృత్తి చేస్తూ సర్వేను త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. అనంతరం అపరాలలో మిషన్ ఫర్ ఆత్మనిర్భరత పథకం ద్వారా రాయితీపై పెసర విత్తనాలను రైతులకు అందించారు. అనంతరం పెసర, ప్రత్తి పంటను పరిశీలించి రసం పీల్చు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ పీడీ సరిత, కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు రాజేష్, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి అరుణ జ్యోతి, మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్ , రవి , ఉపేందర్ , ప్రియాంక పాల్గొన్నారు.




## జిపిడిపి లో రాజేశ్వరపురం జిల్లాలో ప్రధమ స్థానం

**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ యాక్షన్ ప్లాన్ తయారీ లో జిల్లా స్థాయిలో రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ ప్రధమ స్థానం సాధించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఏడాది జిపిడిపి యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేయాలని సూచించారు. ఈ మేరకు పంచాయతీ పాలకవర్గం యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి జిల్లా పంచాయతీ అధికారులకు అందించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పంచాయతీ కి అందించే 16వ ఆర్థిక సంఘం నిధులను ఎలా వినియోగి స్తారో పంచాయతీ తీర్మానం చేసి పనులు అమోదం పొందారు. మొత్తం రూ.15 లక్షల నిధులకు గాను రూ.7 లక్షలు నిధులు తాగునీటి సరఫరా, పారిశుద్ధంకు కేటాయించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీరు కలుషితం కాకుండా తీసుకునే చర్యలను అమోదించారు. అదే విధంగా గ్రామంలో పారిశుద్ధ్య పనులు మురుగు నీరు లేకుండా ఎప్పటికప్పుడు డ్రైయినేజీ లను శ్రుభంచేయటం తదితర పనులను ఏడాదిలో సకాలంలో పూర్తి చేసే విధంగా యాక్షన్ ప్లాన్ ను తయారు చేసి ఆదర్శంగా నిలిచారు. జిల్లాలోనే జిపిడిపి లో తొలిసారిగా యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసి 98 శాతం పిడిపి స్కోర్ ను సాధించారు. శనివారం పంచాయతీరాజ్ అధికారులు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా జరిగిన గ్రామసభలో రాజేశ్వరపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ దండా రంగయ్య, కార్యదర్శి కె.నరేష్ లు మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పాలకవర్గం సభ్యులు, గ్రామస్తుల సహాకారంతో యాక్షన్ ప్లాన్ ను సిద్ధం చేసినట్లు తెలిపారు. వీరిని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్యా, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావులు అభినందించారు.

# ఆత్మ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ..



**కూసుమంచి, ఆగస్టు 29 (ప్రభాతవార్త ) :**

రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయాలనే లక్ష్యంతో ఆత్మ ఆధ్వర్యంలో కూసుమంచి రైతు వేదికలో బీఎఫ్ఏసీ సమావేశం అనంతరం రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ (ఆర్ పి ఎల్ ) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ కమిటీ చైర్మన్ శివరామకృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సరిత, కుసుమంచి ఏడీఏ రాజేష్ పాల్గొని రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు నానో ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలు సరైన పద్ధతిలో వినియోగించాల్సిన విధానంపై అవగాహన కల్పించారు. అలాగే ఎల్‌నినో ప్రభావం వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వాటి ప్రభావం వ్యవసాయంపై ఎలా ఉంటుందనే అంశాలను వివరించారు. రైతులు ఎరువుల వినియోగాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ఎరువుల యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఎరువుల లభ్యత, వినియోగం వివరాలను తెలుసుకోవడంలో యాప్ ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత సాగు పరిస్థితులకు అనుగుణంగా వరి, పత్తి పంటల్లో చీడపీడలు, తెగుళ్ల నివారణ, సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులు, పురుగుమందుల సరైన వినియోగం తదితర అంశాలపై రైతులకు శిక్షణ ఇచ్చారు. పంటలను తరచుగా పరిశీలిస్తూ, చీడపీడలు, తెగుళ్లను గుర్తించిన వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. రికగ్నిషన్ ఆఫ్ ప్రియర్ లెర్నింగ్ కార్యక్రమం ద్వారా రైతులు తమ అనుభవంతో పొందిన వ్యవసాయ నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన శిక్షణ పొందే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు రామడుగు వాణి, రాధా ఉమా నగేష్, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ అధికారి అరుణజ్యోతి , ఆత్మ బీ టీ ఎం ఉపేందర్ , వ్యవసాయ విస్తరణ అధికారులు రవీందర్, ప్రియాంక, రవికుమార్, ఆత్మ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మండల బిజేపి యువమోర్చా ఉపాధ్యక్షుడు గా కందుల మహేష్

**నేలకొండపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి మండల బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షుడు గా గువ్వలగూడెం గ్రామానికి చెందిన కందుల మహేష్ నియామకమైనారు. ఈ మేరకు శనివారం నేలకొండపల్లి లోని మండల బిజెపి పార్టీ కార్యాలయం నందు కందుల మహేష్ కు నియామకం పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అమలు జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో బిజెపి యువమోర్చా శ్రేణులు బాగా కృషి చేయాలని చెప్పారు. నూతనంగా మండల బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు స్వీకరించిన కందుల మహేష్ ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి జెల్లా సురేష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు పురాణం దివాకర్, నాయకులు కొండా హర్షవర్ధన్, సూరేపల్లి జ్ఞానరత్నం, దేశబోయిన వేణు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ల మసీదుకు మౌలిక వసతులు కల్పించండి

### నూతన షాదీఖానా నిర్మించాలని మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఐక్య సంఘం వినతి

**మధిర ఆగస్టు 29 ప్రభాతవా ర్త**

మధిర పట్టణంలోని చారిత్రాత్మక జమియా మసీదు (మర్కజ్) ఆవరణలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నూతన షాదీఖానా నిర్మించాలని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నాయకులు కోరారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఐక్య సంఘం అధ్యక్షుడు మోలానా షేక్ ముజాహిద్ ఇషాతి నేతృత్వంలో ప్రతినిధుల బృందం మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాతను కలిసి వినతి పత్రం సమర్పించింది. మోలానా షేక్ ముజాహిద్ ఇషాతి మాట్లాడుతూ, వందేళ్ల చరిత్ర కలిగిన జమియా మసీదుకు మధిర పట్టణంతో పాటు



చుట్టుపక్కల గ్రామాలు, మండలాల నుంచి రోజూ వందలాది మంది భక్తులు వస్తుంటారని తెలిపారు. అయితే మసీదులో నమాజుకు ముందు వజూ చేసుకోవడానికి, అలాగే మరుగుదొడ్ల వసతి సరిగా లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చైర్‌పర్సన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పట్టణంలో ముస్లిం జనాభా పెరిగినందున, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ షాదీఖానా ఎంతమాత్రం సరిపోవడం లేదన్నారు. ఫలితంగా వివాహాలు, శుభకార్యాల కోసం పేద, మధ్యతరగతి కుటుంబాలు వేలాది రూపాయలు వెచ్చించి ప్రైవేటు ఫంక్షన్ హాళ్లను ఆశ్రయించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మసీదు ప్రాంగణంలో మరుగుదొడ్లు, వజూ సౌకర్యం అందుబాటులోకి తెచ్చి, ఆధునిక వసతులతో కొత్త షాదీఖానా నిర్మిస్తే పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని విజ్ఞప్తి చేశారు. ఈ వినతిపై మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత సానుకూలంగా స్పందించారు. ఈ సమస్య తీవ్రతను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. వారి సహకారంతో త్వరితగతిన నూతన షాదీఖానా నిర్మాణం, మసీదులో వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం నాయకులు సయ్యద్ రసీదు, ఎస్.కె.బాజీ, గౌస్ ఉద్దీన్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించాలి

### తహసిల్దార్ కు టీజేఎఫ్ నాయకుల వినతి

**మధిర ఆగస్టు 29 ప్రభాతవార్త**

అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లను కేటాయించాలని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టు సంఘం టీజేఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఖదీర్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో జిల్లాలోని అన్ని మండలాలలో పాదయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో శనివారం మధిర నియోజకవర్గంలో ఈ పాదయాత్ర కొనసాగింది. మధిర పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద నుండి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం మధిర తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఖదీర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు గృహ నిర్మాణాలను మంజూరు చేయడంతో పాటు హెల్త్ కార్డులను వర్తింపచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు సముచిత అవకాశాలను కల్పించాలని ఖదీర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి జిల్లాలోని జర్నలిస్టుల



సమస్యను తీసుకువెళ్లేందుకు పాదయాత్ర చేపడుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జర్నలిస్టుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేకుంటే ఉద్యమ కార్యచరణను ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తేనె వెంకటేశ్వర్లు మధిర కు చెందిన పలువురు ఎలక్ట్రానిక్ డిజిటల్ ప్రింట్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవం

**బోనకల్, ప్రభాతవార్త :**

యూనిట్ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారంఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాదేశిస్తూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి నళిని శ్రీ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ భారత దేశ హాకీ చేతులను కాకుండా ప్రపంచ హాకీ చరిత్రలో కూడా అత్యంత గొప్ప క్రీడాకారుల్లో ఒకరు. ప్రేమతో హాకీ మాంత్రికుడు" అని పిలుస్తారు. ఆయన అసలు పేరు ధ్యాన్ సింగ్ ఆగస్టు 29 1905లో ఉత్తరప్రదేశ్లో జన్మించారు. వాళ్ళ నాన్నగారు సమేశ్వర్ సింగ్ బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో పనిచేసేవారు. ధ్యాన్ చంద్ చిన్నతనంలోనే క్రీడలపై ఆసక్తి పెంచుకున్నారు, తర్వాత భారత సైన్యంలో చేరి హాకీ ఆడడం ప్రారంభించారు ఆయన ఎక్కువగా రాత్రి సమయంలో సాధన చేసేవారని చెబుతారు చంద్రుని వెలుతురులో కూడా సాధన చేయడం వల్ల ఆయనకు చంద్ అనే బిరుదు వచ్చింది. ధ్యాన్ చంద్ భారత హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి మూడు ఒలంపిక్స్ బంగారు పథకాలు సాధించారు అవి 1928,1932,1936 సంవత్సరాలలో సాధించారు బెర్లిన్ ఒలంపిక్స్ లో భారత హాకీ జట్టు అత్యంత అద్భుతంగా ఆడి ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ఖ్యాతిని పెంచింది. ధ్యాన్ చంద్ హాకీ స్టిక్ తో బంతిని అద్భుతంగా నియంత్రించేవారు ఆయన డ్రిబ్లింగ్ వేగం గోల్స్ చేయగల సామర్థం చూసి ప్రేక్షకులు ఆశ్చర్యపోయేవారు అందుకే ఆయనను హాకీ విజార్డ్ అని ప్రపంచం గౌరవించింది. హాకీ క్రీడలో భారతదేశానికి శీన విశేష సేవలతో పాటు ఆయన భారత సైన్యంలో కూడా సేవలందించారు తర్వాత ఆయనకు మేజర్ హోదా లభించింది. 1956 సం లో భారత ప్రభుత్వం ఆయనకు పద్మభూషణ్ పురస్కారం అందించింది. భారత ప్రభుత్వం ఆగస్టు 29 మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని



జాతీయ క్రీడల దినోత్సవంగా ప్రకటించింది. మేజర్ ధ్యాన్ చంద్ 3 డిసెంబర్ 1979 లో మరణించారు. ప్రతిభ ఒక్కటే విజయాన్ని ఇవ్వదు, క్రమశిక్షణ ,నిరంతర సాధన, దేశభక్తి కలిసినప్పుడు గొప్ప విజయాలు సాధించవచ్చు అనే సందేశాన్ని మేజర్ ధ్యాన్ చంద్ గారి జీవిత చరిత్ర ద్వారా ప్రతి విద్యార్థి స్ఫూర్తిని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పిఓ అంతోటి. తిరుపతిరావు అధ్యాపకులు జోనతాన్ బాబు, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతి ప్రియ, లైబ్రరీన్ మోహన్, యుడీసి మదర్ సాహెబ్, జశ్వంత్, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం.



**... కారేపల్లి,ఆగస్టు 29 ప్రభాతవార్త**

గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని శనివారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి మాట్లాడుతూ.. పూర్వం తెలుగు భాష గ్రాంధిక భాషలో ఉండటంతో సామాన్య ప్రజలకు అర్థం చేసుకోవడం కష్టంగా ఉండేదన్నారు.గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషి ఫలితంగా వ్యవహారిక భాషకు ప్రాధాన్యం పెరిగి, తెలుగు భాష సామాన్యులకు సులభంగా అర్థమయ్యేలా మారిందని పేర్కొన్నారు.తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామమూర్తి పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అనంతరం తెలుగు అధ్యాపకురాలు సుధారాణిని కళాశాల తరఫున శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని వివరిస్తూ "దేశభాషలందు తెలుగులెస్స" అని పేర్కొన్నారు.తెలుగు భాష ప్రాశస్తం,విశిష్టతను విద్యార్థులకు వివరించారు.ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొని తెలుగు భాష పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# పుట్టగొడుగుల సాగుతో అదనపు ఆదాయం

**రైతు వేదికలో పుట్టగొడుగుల పెంపకంపై ఉచిత శిక్షణ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**



పుట్టగొడుగుల వంటి అనుబంధ రంగాలను ఎంచుకుంటే రైతులు అదనపు ఆదాయం పొందవచ్చని పలువురు అధికారులు తెలిపారు. గురువారం పాలకుర్తిలోని రైతు వేదికలో పుట్టగొడుగుల పెంపకంపై ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులు కేవలం సాధారణ పంటలపైనే ఆధారపడకుండా వ్యవసాయ అనుబంధ రంగాలు ఎంచుకోవాలని కోరారు. పిజెటిఎసఎయు శాస్త్రవేత్త ఎం. రాజేంద్ర ప్రసాద్ పుట్టగొడుగుల యూనిట్ ప్రారంభం నుంచి మార్కెటింగ్ వరకు పూర్తి వివరాలను సబ్‌స్ట్రేట్ తయారీ, స్పాన్ తయారీ, అనుకూల వాతావరణం, సంరక్షణ పద్ధతులపై ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ



అధికారి బండి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ స్థానిక మహిళలు శిక్షణ పొందితే వారికి మార్కెటింగ్ గొలుసు ఏర్పాటు చేసి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. మొదటి విడతగా మహిళా సర్పంచులు, స్థానిక యువత, మహిళా గ్రూపులకు శిక్షణ ఇచ్చి, వారి ద్వారా గ్రామాల్లోని ఇతరులకు అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం శిక్షణ పొందిన రైతులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త ఎం. రాజేంద్రప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి బత్తిని శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకులు జే. కాంతారావు, వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్, పాలకుర్తి, రాణాపూర్, జీడి నగర్, గుడిపల్లి, రామారావు పల్లి సర్పంచులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ఎం. సువర్ణరేఖ, కే. శ్రీకాంత్, జే. సుష్మ, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మూడు కృష్ణ ప్రసాద్ ను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**కామేపల్లి, ఆగస్టు 29 ప్రభాతవార్త:**

కామేపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు, కొమ్మినేపల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్ నాయక్ ను శనివారం మండల బిఆర్ఎస్ నా యకులు పరామర్శించారు. అనారోగ్యానికి గురికావడం తో కృష్ణ ప్రసాద్ నాయక్ ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మనో ధైర్యం కల్పించారు.త్వరితగతిన కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.ప రామర్శించిన వారిలో మండల మాజీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, మండల నాయకులు సామ మోహన్ రెడ్డి, బానోత్ మంగు,గడ్డం వెంకటేశ్వర్లు, మూడు శ్రీను, కన్నమాల రాంబాబు,చిప్పలపల్లి శ్రీనివాసరావు,ఆదూరి ప్రసాద్, ముత్యం రామ కృష్ణ, ధరావత్ రాందాస్, నాయక్, మధు,సూర్య,భాను ప్రసాద్,బొంగాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# చెరువు లో రోడ్డు కబ్జా నిజమే

**వెనక్కి తగ్గిన రియల్ మాయాదారులు..**

**24 గంటల్లో కట్ట తొలగిస్తామని హామీ.**

***రాజాపేట, ఆగస్టు 29 ప్రభాతవార్త***

రాజపేట మండలం చల్లూరు మల్లయ చెరువు లో రోడ్డు వేసి కబ్జా చేసిన ఉదంతం వెలుగులోకి రావడంతో రియల్ వ్యాపారులు వెనక్కి తగ్గారు. శుక్రవారం చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ చల్లూరు గ్రామంలో మల్లయ చెరువు పక్కనే ఉన్న భూ యజమాని చెరువులో కొంత భాగాన్ని పూడ్చివేత కు ప్రయత్నించగా అట్టి పనులను గమనించి సర్పంచ్ చెరువులోకి వెళ్లి పరిశీలించారు. అది వందల ఏండ్ల నాటి చెరువు కాబట్టి నీటిపారుదల శాఖ, రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి వారిని పిలిపించారు. ఇరిగేషన్ అధికారులు కబ్జా స్థలాన్ని గుర్తించారు. సంబంధిత అధికారులు ఎంక్వైరీ చేయగా సర్వే నంబర్ 223లో 13 ఎకరాల 18 గుంటలు సర్వేనెంబర్ 224 లో ఒక ఎకరం 29 గుంటలు సర్వేనెంబర్ 225 లో ఆరు ఎకరాలు మొత్తం కలిపి సుమారుగా 21 ఎకరాల 7 గుంటలు చెరువు శిఖం భూమి ఉన్నదని అది నీటిపారుదల శాఖ పరిధిలోకి వస్తుందని తెలియజేశారు. మల్లయ్య చెరువు వల్ల వందలాది ఎకరాలు పంట సాగుబడి చేసుకోవడానికి సహాయపడుతుందని అది నిండితే చల్లూరు మల్వవాని చెరువు, యాదగిరిగుట్ట మండలం గౌరాయపల్లి, కాచారం ఇలా కొన్ని గ్రామాల చెరువులకు నీరును అందిస్తుంది ఇది గొలుసుకట్టు చెరువుగా పనిచేస్తుందన్నారు. ఈ చెరువులో ఎలాంటి అభివృద్ధి పనులు గాని పూడ్చివేత పనులు గాని చేయకూడదని,ఇది కేవలం చెరువు గానే ఉంచాలని నీటిపారుదల శాఖ అధికారులు తెలియఁజేసారు .అందుకుగాను భూ యజమాని శ్రీనివాసరావు స్పందించి ఈ రోడ్డు వేయటం మాకు సమాచార లోపం వల్ల జరిగినది కాబట్టి ఇట్టి రోడ్డును మేము రేపటి నుండే తొలగిస్తామని, నీటిపారుదల శాఖ అధికారులు పెట్టిన హద్దుల వరకు మేము ఎలాంటి పనులు చేపట్టమని హామీ ఇచ్చారు.మీరు ఇక ముందు కూడా ఇలాంటి పనులు చేపట్టినచో మేము పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం అని సర్పంచ్ భీమ గాని రూప బాల నరసయ్య గౌడ్ హెచ్చరించారు. భూ యజమాని



తమ యొక్క నిర్ణయాన్ని వెనుకకు తీసుకున్నారు. నీటిపారుదల, రెవెన్యూ శాఖ అధికారులు కలిసి ఏర్పాటు చేసిన హద్దుల వరకు మేము ఎలాంటి కట్టడాలు గాని అభివృద్ధి పనులు కానీ చేయము అని తెలియజేసినారు. ఈ కార్యక్రమము చల్లూరు గ్రామ సర్పంచ్ భీమగాని రూప బాలనరసయ్య గౌడ్, ఉప సర్పంచ్ సుధాకర్ నీటిపారుదల శాఖ ఏఈ ప్రియ, అసిస్టెంట్ ఏఈ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు, వార్డు సభ్యులు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు. 24 గంటల్లో కట్టను తొలగించాలని, అవసరమైతే 10 ఎకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి వదులుకోవాలని, మల్లయ్య చెరువు ద్వారా మీరు వచ్చే నాలుగు చెరువులను బతికించి నాలుగు గ్రామాల ప్రజలను కాపాడాలని చల్లూరు ప్రజలు రైతులు కోరగా రియల్ వ్యాపారి తరపున వచ్చిన శ్రీనివాస్ సమ్మతించారు

# ఘనంగా బోనాలపండుగ

**నిడమనూరు ప్రభాతవార్త ఆగస్టు 29**

మండలంలోని సోమవారిగూడెం లో గ్రామ ప్రజలు శనివారం బోనాల పండుగ,ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాల తోటి గ్రామదేవతలకు మైసమ్మ,, ముత్యాలమ్మ, పోతురాజు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజు వేషంలో బోనాల తోటి నృత్యం చేస్తూ అమ్మవార్లకు జంతు బలి తీసుకున్నారు. నైవేద్యం సమర్పించి తమ తమ మొక్కలు తీసుకున్నారు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చరక సంధ్యా శ్రీనివాస్, ఉప సర్పంచ్ సింగం చంద్రయ్య, వార్డు మెంబర్లు బొడ్డు పర్వతమ్మ,, పిల్లి సైదమ్మ, సుంకరబోయిన షర్మిత, నవీన్, సర్వయ్య, కొత్తల వేణు , ప్రవీణ్ గ్రామ మహిళలు, పురుషులు, తదితరులు పాల గ్గొన్నారు.